ఆంధ్రపత్రిక

Regd. No. M 1118 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 50 : సంచిక 293

బుధవారం 29-1-1964 ★★★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు : 7 నయాపైసలు

కవిరాజ్ ఎన్.ఎన్. సేన్ వారి
* సిద్ధమకరధ్వజ *
శరీరములోని అశక్తతను అణచి దీర్ఘకాల మెదడుకు, అవయవములకు ఉత్తేజాన్ని కలిగించును.
కవిరాజ్ ఎన్. ఎన్. సేన్ & కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్,
18/1 & 19, లోయర్ చిత్పూర్ రోడ్, కలకత్తా - 1.

శిస్తుబకాయివసూళ్లకుప్రత్యేకగ్రామోద్యోగులు

అసిస్టెంట్ మున్సబుల నియామకానికి ఉత్తర్వు

గ్రామోద్యోగసంఘ విజ్ఞప్తిపట్ల రాష్ట్రప్రభుత్వ సుముఖభావం

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి) హైదరాబాద్, జనవరి 28:

భూమిశిస్తు బకాయిలు, తక్కావీబుణాల బకాయిలు మొదలైనవన్నీ వసూలు చేయటంలో గ్రామమునసబులకు సహాయంచేసే నిమిత్తం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రమంతటా స్పెషల్ అసిస్టెంట్ గ్రామమునసబులను నియమిస్తుంది.

స్పెషల్ రెవిన్యూ ఇనస్పెక్టర్లను నియమిస్తూ ప్రభుత్వం ఇదివరకే ఉత్తర్వుచేసి వున్నది.

గ్రామ మునసబులకు ప్రత్యేక సిబ్బంది ఏర్పాటు కావాలని ఆంధ్ర గ్రామోద్యోగుల సంఘం వారు రెవిన్యూమంత్రి శ్రీ ఎన్. రామచంద్రా రెడ్డికి, రెవిన్యూ బోర్డు ప్రథమ సభ్యుడు శ్రీ కె. ఎస్. అనంతరామన్‌కు విజ్ఞప్తి చేసుకున్నారు.

ప్రభుత్వం ఈ సంఘం సూచనను ఆమోదించిందని, త్వరలో స్పెషల్ అసిస్టెంట్ గ్రామ మునసబులను నియమించనున్నదని గ్రామోద్యోగుల సంఘాధ్యక్షుడు శ్రీ కె. వీరభద్రరావు తెల్పారు. ఇందుకు అవసరమైన ఇతర గ్రామసిబ్బందిని మంజూరు చేయటానికి కూడా ప్రభుత్వం అంగీకరించింది.

ప్రభుత్వం రెవిన్యూ ఇన్‌స్పెక్టర్లను అదనంగా నియమించినందువల్ల, ఈ వసూళ్లవ్యవహారం పరిష్కారంకాదని, బకాయిలు వసూలు చేయవలసింది గ్రామోద్యోగులు గనుక, ఈ వసూళ్ళఉద్యమం జయప్రదం కావాలంటే గ్రామమునసబులకు ప్రత్యేకసిబ్బందిని సమకూర్చడం అవసరమనిగూడా గ్రామోద్యోగుల సంఘంవారు రెవిన్యూమంత్రికీ, బోర్డు సభ్యునికీ చెప్పకున్నారు. అందుచేతనే ఇప్పుడు ఈ ఏర్పాట్లు జరుగుతున్నాయి.

యూనిట్ ట్రస్టు ఏర్పాటు వాయిదా

న్యూఢిల్లీ, జనవరి 28: "యూనిట్ ట్రస్ట్" ఏర్పాటు మార్చిదాకా వాయిదా పడవచ్చునని తెలియవస్తుంది. దీని ఏర్పాటుకు తగిన సన్నాహాలు సరిగ్గా జరక్కపోయినందువల్ల ఆలస్యం జరుగుతున్నట్లు గూడా తెలియవస్తున్నది.

ఈ 'ట్రస్టు'ను ఫిబ్రవరి 1 నాటికల్లా ఏర్పాటు చేయాలనుకున్నారు. కాని ఇప్పుడు ఇది మార్చిలోనో, ఏప్రిల్‌లోనో గాని అవతరించవచ్చునని అనుకొంటున్నారు. (ఇ. సి. ఐ.)

తిరుచిలో ఆత్మదహనం

తిరుచి, జనవరి 27: ఉడయార్ పాలయం తాలూకా కవలూరుగ్రామానికి చెందిన ఎ. చిన్నస్వామి (27) జనవరి 25 వ తేదీన తిరుచికి పడమరగావున్న రైల్వేస్టేషనుబ్రిడ్జిదగ్గర పెట్రోలు పోసుకొని నిప్పు అంటించుకున్నట్లు తెలిసింది. దారిన పోయేవారు చూచి స్థానిక ఆస్పత్రికి చేర్చారు. అక్కడ ఆయన చని పోయాడు. ఈ సంఘటన జరిగిన స్థలానికి సమీపములో ఒక స్థంభానికి కట్టివున్న చిన్న సంచిలో ఒక ఉత్తరము, పెట్రోలు రసీదు వున్నాయి. కాస్త్రిగా దబ్బుకూడా వుంది. హిందీ వలన తమిళమునకు జరుగుతున్న అపకారమును సహించలేక ఆత్మత్యాగము చేస్తున్నట్లు ఆ లేఖలో వుంది.

పబ్లిక్ ఇన్‌స్పెక్టరు శ్రీ ఎల్. శ్రీనివాసన్ శవపరీక్ష జరిపి ఆత్మహత్యగా తేల్చారు.

రాష్ట్రపతి ప్రసంగం: హిందీవాదులవిజయం

న్యూఢిల్లీ, జనవరి 28: పార్లమెంటులో హిందీ దురభిమానులను సంతృప్తిపరచేందుకుగాను ఈ సారి జరిగే ఉభయసభల సమిష్టి సమావేశంలో రాష్ట్రపతి ప్రసంగ పాఠం ముందు హిందీలోను, ఆ తర్వాత ఇంగ్లీషులోను పఠించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నట్లు తెలియవస్తున్నది.



పద్మవిభూషణ విరుదు పొందిన శ్రీ కాకాసాహెబ్ కాలేల్కర్.

క్రిందటిసారి రాష్ట్రపతి డా. రాధాకృష్ణన్ ఇంగ్లీషులో తమ ప్రసంగాన్ని చదివినందుకు హిందీవాదులు అభ్యంతరం చెప్పారు. అందువల్ల ఇప్పుడు ఈ ఏర్పాటు జరుగుతోంది.

రాష్ట్రపతి ప్రసంగం హిందీపాఠాన్ని ముందు ఉప రాష్ట్రపతి డా. జాకీర్‌హుస్సేన్ చదువుతారని, రాష్ట్రపతి అయన్ను ఆపని చేయవలసిందిగా కోరుతారని, ఆ తర్వాత రాష్ట్రపతి ఇంగ్లీషు ప్రసంగాన్ని చదివిస్తారని తెలియవస్తున్నది. తమ ప్రసంగాన్ని ముందు ఇంకొకరిని పఠించవలసిందిగా రాష్ట్రపతి కోరడంలో ఎటువంటి న్యూనతలేదని అట్లా కోరడం ధర్మ విరుద్ధంకాదని భావించబడుతున్నది. కేంద్ర న్యాయశాఖవారు గూడా ఈ పద్ధతి సరిగ్గా వున్నదన్నారట.

రాష్ట్రపతి ప్రసంగంపై ఫిబ్రవరి 12 నుండి ఉభయసభలలోను చాలురోజులపాటు చర్చ జరుగుతుంది. ఫిబ్రవరి 19 నుంచి లోక్‌సభలో రైల్వేబడ్జెట్‌పై ఆరురోజులు చర్చ జరుగుతుంది: 26 వ తేదీనాటికి ఆ బడ్జెట్‌పై ఓటింగు పూర్తి అవుతుంది.

రాజ్యసభలో రైల్వేబడ్జెట్‌పై ఫిబ్రవరి 27 29 మార్చి 2 తేదీలలో చర్చ జరుగుతుంది.

ఫిబ్రవరి 29 వ తారీఖున ఆర్థికమంత్రి తమ బడ్జెట్‌ను ప్రతిపాదిస్తారు. మార్చి 3 నుంచి శాట్లుర్‌జాల్ పాటు లోక్‌సభలో ఈ బడ్జెట్‌పై చర్చ జరుగుతుంది. మార్చి 10 11 12 తేదీలలో రాజ్యసభ దీనిని చర్చిస్తుంది.

మార్చి 10 ఏప్రిల్ 14 తేదీల మధ్య వివిధవర్గాలనుగురించి లోక్‌సభచర్చించి ఓటు ఇస్తుంది. ఏప్రిల్ 15-21 తేదీలమధ్య సైనాన్సు బిల్లుపై చర్చ జరుగుతుంది. ఏప్రిల్ 21 నాటికి బడ్జెట్ తాలూకు అన్ని రకాల చర్చలు, ప్రక్రియలు పూర్తి అయి సైనాన్సు బిల్లుగూడా ఆమోదించబడుతుంది.

పార్లమెంటులో చర్చలను ఇంగ్లీషులోంచి హిందీలోకి, హిందీలోంచి ఇంగ్లీషులోకి తర్జుమా చేసేందుకు జరగవలసివున్న ఏర్పాట్లకోసం అవసరమైన ధనం మంజూరు అయినట్లు తెలుస్తున్నది. ఇందుకు కావలసిన పరికరాలు ఇతర ఏర్పాట్లకు రు 10 లక్షలు ఖర్చు అవుతుందనుకుంటున్నారు.

అయితే ఈ ఏర్పాట్లన్నీ పూర్తి కానదానికి ఎట్లా లేదన్నా ఇంకో రెండు సంవత్సరాలు పడుతుందట. యంత్రాలు మొదలైనవి విదేశాలనుంచి రావాలి. ఏమైనా జనవరి ఫిబ్రవరి నెలలలో ఏర్పాటులు జరిగి కొత్తపార్టుమెంటు సమావేశం అయ్యేనాటికి ఈ ఏర్పాట్లు పూర్తిఅయ్యేట్లు చూస్తామనుకుంటున్నారు.

[నాపెవ-పి. టి. ఐ.]

న్యూఢిల్లీ రాజ్‌పథ్‌లో జరిగిన రిపబ్లిక్‌దినోత్సవ కవాతుకు హాజరైన ప్రధాని శ్రీ నెహ్రూకు రక్షణమంత్రి శ్రీ చవాన్ స్వాగతం చెప్పారు



సప్తమనౌకాదళంవిహారం

విశాఖలోనో, మద్రాసులోనో ఆగే సూచన: పాకిస్తాన్ హెచ్చరి

వాషింగ్టన్, జనవరి 27:

అమెరికా సప్తమ నౌకాదళంతాలూకు కొన్ని నౌకలు మార్చిలో హిందూ మహాసముద్రంలో ప్రవేశించి మేవరకు ఆ సముద్రజలాల్లో విహరించవచ్చునని తెలుస్తున్నది. ఈజట్టులో మధ్యరకం సైజు విమానవాహక నౌక, 2 నుండి 4 వరకు డిస్ట్రాయర్లు ఒక ట్యాంకరు వుంటాయి.

ఈజట్టు నౌకలు సింగపూర్ చేరుకుని అక్కడనుండి బంగాళాఖాతంలో ప్రవేశిస్తాయి అవి విశాఖపట్నంలోగాని మద్రాసులోగాని ఆగవచ్చును.

తర్వాత టత్తింగా వెళ్లి, సింహళతీరాన్ని చుట్టి అరేబియాసముద్రంలోకి వెళ్తాయి. నౌకలు కరాచీలో ఆగవచ్చును. సింహళదేశం అమెరికా సప్తమ నౌకావిహారానికి వ్యతిరేకంగా ఉన్నందున నౌకలు సింహళరేవునకు వెళ్ళవు.

విమానవాహకనౌకలో 80 నుండి మారువరకు విమానాలు ఉంటాయి

నౌకాదళ విహారాన్ని మార్చిలో ప్రారంభిస్తే వర్షఋతువు ప్రారంభమయ్యేలోగా విహారాన్ని పూర్తిచేయవచ్చునుకాబట్టి మార్చి నెలను ఎన్నుకున్నట్లు తెలుస్తున్నది. అదీగాక బాండుంగ్ తేక బెల్గ్రేడు సమావేశం పంటి సమావేశం ఏర్పాటుకాకపోయినందే అమెరికా ఈ విన్యాసాన్ని పూర్తిచేయగోరుతున్నట్లు కనిపిస్తున్నది. అటువంటి సమావేశాల్లో అమెరికాను పెక్కుమంది సభ్యులు సప్తమనౌకాదళ ప్రాజెక్టునుగూర్చి విమర్శించే వీలున్నది.

అయితే ఈ ప్రాజెక్టునుగూర్చి అత్యంతరాలు తెల్పవలసిన అవసరం కనబడటంలేదని పరిశీలకులు భావిస్తున్నారు. అందుకీ దిగువ కారణాలను పేర్కొంటున్నారు. అమెరికా నౌకాదళం అంతర్జాతీయజలాల్లోమాత్రమే విహరించేస్తుంది. అందులో నివిమానాలేవీ ఏదేశం సరిహద్దుమీదుగా విహరించవు. నౌకలు ఏ రేవుల్లో ఆగినప్పుడైనా అట్టేరోజులు ఉండవు. స్థావరాలను ఏర్పరచుకునే హక్కులను అమెరికా కోరటంలేదు.

పాకిస్తాన్ అనుమతి నిరాకరించే సూచన

మార్చిలో అమెరికన్ సప్తమ నౌకాదళం నౌకలు హిందుమహాసముద్రంలో విహారం ప్రారంభించినప్పుడు పాకిస్తాన్ రేవులు చిట్టగాంగ్, కరాచీల్లో ఆగటానికి పాక్ ప్రభుత్వం అనుమతిని నిరాకరించవచ్చునని 'పాకిస్తాన్ టైమ్స్' నేడు ప్రాసినట్టు రావల్పిండినుండి వార్త వచ్చింది.

అయితే ఈ విషయమై అధికార ప్రకటనేదీ వెలువడలేదు. చిట్టగాంగ్, కరాచీరేవుల్లో ఆగటానికి అమెరికా పాక్ ప్రభుత్వం అనుమతిని కోరిందని కరాచీ 'డాన్'లో ప్రకటింపబడిన వార్తను గూర్చి ప్రస్తావించగా శ్రీ భుట్టో ఇంతవరకు అధికార రీత్యా ఎటువంటి అభ్యర్థనా రాలేదని తెల్పారు

గత శనివారంనాడు శ్రీ భుట్టోను కలుసుకున్నప్పుడు అమెరికన్ రాయబారి మాటల మధ్యలో ఈ విషయాన్నిగూర్చి ప్రస్తావించి ఉండవచ్చునని పాకిస్తాన్ టైమ్స్ వ్రాసింది.

ఈ దశలో సప్తమ నౌకాదళ విహారం ఒక కార్యాన్ని, లక్ష్యాన్ని లక్షించి జరుగుతున్నదని అని పాక్ ప్రభుత్వం భావిస్తే చూపవచ్చునని అభిజ్ఞవర్గాల ద్వారా తెలుస్తున్నది.

ఆఫ్రికా-ఆసియా సామరస్యానికి సంబంధించిన పాకిస్తాన్ జాతీయసంస్థ నిన్న కరాచీలో సమావేశమై సప్తమ నౌకాదళ విహారం విషయమై జనవరి 31 వ తేదీని నిరసన దినంగా పాటించాలని ప్రజలకు విజ్ఞప్తి చేసింది.

కాశ్మీర్ సమస్యపై బ్రిటిష్ మంత్రివర్గంలో విభేదాలు

సమితి కార్యాలయం జనవరి 28: భద్రతామండలి సభ్యులు నిన్న ఇష్టాగోష్ఠిగా కాశ్మీర్‌పై చర్చకు తేదీ గురించి చర్చించారనీ, నిర్ణయం ఏమీ జరగలేదనీ విశ్వాసనీయ వర్గాల ద్వారా తెలిసింది.

ఈ రీత్యాచూస్తే ఈ చర్చ వచ్చేవారం ప్రారంభంలో మాత్రమే సాధ్యమని పిస్తోందని కూడా వారు అన్నారు.

ఈ వైఖరుతో మండలి అధ్యక్షుడు నుంచి తప్పుకొంటున్న బొలీవియా ప్రతినిధి రెనన్ కాస్ట్రిల్లో జస్టీనియానో అభిప్రాయం ప్రకారం నిన్న మిగతా సభ్యులను సందేశేశారు. ఆ సందర్భంలోనే ఈ విషయం చర్చించబడింది.

శనివారం, అంటే ఫిబ్రవరి 1 నుంచి బ్రెజిల్ ప్రతినిధి కార్లోస్ జె ల్నార్డెస్ అధ్యక్షుడవుతారు. కనుక కాశ్మీర్ చర్చ ఆ తర్వాతనే జరుగుతే బహుశా సోమవారం ప్రారంభం కాగలదని అనుకొంటున్నారు.

లండన్లో భుట్టోవంతనాలు

పాక్ విదేశాంతర్మంత్రి జుల్‌ఫికర్ అలీ భుట్టో భద్రతామండలి సమావేశానికి వస్తూ నిన్న లండన్ చేరారు.

కాశ్మీర్ సమస్య సందర్భంలో పాకిస్తాన్ కొన్ని భావాలనూ, వైఖరులనూ వెల్లడించవలసి వున్నదని వాటినిగురించి మిత్రులతో చర్చించవలివారని, ఇక్కడ ప్రధాని హోమ్‌నీ, కామన్వెల్త్ మంత్రి శాండ్స్‌నీ కలుసుకొని మాట్లాడ దలిచారని ఆయన చెప్పారు.

ఇది ఇట్లావుండగా కాశ్మీర్‌పై ఈసారి చర్చలో బ్రిటన్ వహించవలసిన వైఖరిపై బ్రిటిష్ మంత్రివర్గంలో రెండు అభిప్రాయాలు వున్నట్లు తెలిసిందని పాకిస్తానీ పత్రిక 'డాన్' లండన్ విలేఖరి వ్రాశాడు.

పాకిస్తాన్‌కు అనుకూలంగా నిర్మాణాత్మక మైన పాత్ర వహించాలని కామన్వెల్త్ మంత్రి శాండ్స్ అభిప్రాయమట.

భారతదేశానికి బాధ కలిగించే టటువంటి లేదా, చైనాకు వ్యతిరేకంగా ఆసియాదేశాలను కూడదనేందుకు అమెరికా బ్రిటన్లు చేస్తున్న ప్రయత్నానికు భంగం కలిగించేటువంటి పని ఏమీ చేయరాదని విదేశాంతర్మంత్రి బట్లర్ అభిప్రాయమట, ఈ వైఖరి సమర్థించే వర్గం బలిష్ఠమైనదని ఆ విలేఖరి వ్రాశాడు.

పెగా, బ్రిటన్ ప్రస్తుతం ఇటు సైప్రస్ నుంచి అటు మలేషియావరకూ వివిధ దేశాలలో రాజకీయ, సైనిక సంతోభాలలో ప్రమేయం కలిగివున్నందున ఈ కాశ్మీర్ వ్యవహారం పై ఆట్టే శ్రద్ధచూపటంలేదని కూడా అతడు వ్రాశాడు.

భారత్ బలాభివృద్ధికి అమెరికా తోడ్పాటు

జాతీయ ప్రయోజనం దృష్ట్యా అవసరమని మెక్‌నమారా వివరణ

వాషింగ్టన్, జనవరి 28:

చైనాకు వ్యతిరేకంగా భారతదేశ రక్షణల పటిమను పెంపొందించడం అమెరికాకు ప్రయోజనకరమని రక్షణమంత్రి రాబర్ట్ మెక్‌నమరా అన్నారు.

భారత సైన్యాభివృద్ధికి బ్రిటనూ, తదితర కామన్వెల్తు దేశాలూ సహాయం చేస్తూనే వుంటాయనే ఆశనుకూడా ఆయన వెలిపుచ్చారు.

శ్రీ మెక్‌నమారా ప్రజాప్రతినిధుల సభ తాలూకు సాయుధ బలగాల సంఘం సమక్షంలో రక్షణశాఖ ఆయవ్యయాల అంచనాలను వివరిస్తూ ఈ అభిప్రాయాలు వెల్లడించారు. 1962 లో మాదిరిగా చైనా మళ్ళీ భారతదేశంపై దండయాత్ర జరిపే ప్రమాదం వున్నప్పటికీ ఇంతలో అటువంటిది జరుగుతుందని భావించటం లేదనికూడా ఆయన అన్నారు. అయితే ఆ ఉపఖండం అంతటా చైనా రాజకీయ కార్యక్రమాలు అధికంకావచ్చు. నిజానికి ఆ సూచనలూ అప్పుడే కనిపిస్తున్నాయి. భారతదేశం ఇరుగు పొరుగున వున్న దేశాలన్నిటితో, ప్రత్యేకించి పాకిస్తాన్‌తో చైనా రాజకీయ సంబంధాలను పెంపొందించుకొంటున్నది. పాకిస్తానుకూ అమెరికాకూ మధ్య పొరుపులు పెట్టటానికి కూడా చైనా ప్రయత్నిస్తోంది. భారతదేశపు ఈశాన్య ప్రాంతంలో కొండజాతి విద్రోహుల (నాగజాతి) భారత వ్యతిరేకులకు కూడా నినియోగించుకోవటానికి చైనా ప్రయత్నించవచ్చు అని ఆయన అన్నారు.

అమెరికా, కామన్వెల్తుదేశాలూ ఇప్పటికన్నదే ఎంతో సహాయం సమకూర్చినప్పటికీ, దాదాపు అన్ని విభాగాలలోనూ భారతసేనలకు ఇంకా ఎంతో సహాయం అవసరం. ఆ సహాయం చేయటం మన జాతీయప్రయోజనానికి ఉపకరిస్తుందని మా నమ్మకం. పోయే కొంది సంవత్సరాలలో కమ్యూనికేషన్లు అభివృద్ధి చేసుకోవటంలో నూ, విమాన రవాణా సామర్థ్యాన్ని పెంపొందించటంలోనూ భారతదేశానికి సహాయం కొనసాగించటానికి మేము ఉద్దేశించాము. వారు కోరే టట్లయితే సైన్యానికీ, విమానదళానికీ తర్ఫీదుకూడా ఇప్పిస్తాము. రక్షణ సామగ్రి ఉత్పత్తికి కూడా కొద్దిఎత్తున సహాయం చేయాలని అనుకొంటున్నాము. ఈ విషయమై పరిశీలనలు ఇంకా పూర్తికాలేదు.

భారతదేశానికి మనం సైనిక సహాయం చేయటం పాకిస్తాన్‌కు చాలా కలవరం కలిగించినసంగతి మీ అందరికీ తెలిసిందే. అయినా చైనా కమ్యూనిస్టు దురాక్రమణనుంచి తనను తాను రక్షించుకోగల స్థోమతు భారతదేశానికి వుండటం పాకిస్తాన్‌సహా యావత్తు స్వతంత్ర ప్రపంచానికీ ముఖ్యం.

భారతదేశానికి చేసే సహాయంవల్ల పాకిస్తాన్ భద్రతకు కీడు కలగదని, ఆ భద్రతమీద పొసిడేబాధ్యత పరస్పర ఒడంబడికల ద్వారా మనపై నకూడా వలదనీ పాకిస్తానుకు నచ్చచెప్పటానికి శతవిధాల ప్రయత్నించాము. జనరల్ మాక్స్‌వెల్ టేలర్ ఈ మధ్య పాకిస్తాను వెళ్ళినప్పుడు అందుకు మళ్ళీ ప్రయత్నించారు.

నేపాల్ : చైనా ఎత్తు

నేపాలుకు కూడా చైనావల్ల ప్రమాదం మోపై వుంది. టిబెట్టులో వున్న తనసేనలతో చైనా తలుచుకొంటే నేపాలును ఇట్టే కబళించి వేయగలదు. కాని బహుశా ఆ దేశంలోజేరి, క్రమంగా నేపాలు ప్రభుత్వాన్ని పడగొట్టాలని వారి ఉద్దేశమై వుంటుంది. వారు నేపాలుకు ఆర్థిక సహాయమూ సైనిక సహాయమూ కూడా చేశారు. ఆయుధాలూ, మందుగుండు సామానూకూడా ఇచ్చారు.

నేపాలుకు స్వీయభద్రతను కాపాడుకొనే సామర్థ్యం వుండాలని మా అభిప్రాయం. ఇప్పుడు ఆదేశానికిగల సైన్యంతోనే దానిని సాధించవచ్చు. అయితే కొంతెం బయట సహాయం అవసరం. అని శ్రీ మెక్‌నమారా అన్నారు.



పనామా
ప్రత్యేకతతో చేయువారు,
గోర్డన్ టొబాకో కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్, బొంబాయి - 56

ఇవి చివరి పీల్చువరకూ మంచివి

భారతదేశమందు ఇట్టి పరిశ్రమల్లో పెద్ద స్వదేశీయ సంస్థ

GT (P) 634 TL Greens' Advtg.

* వర్గప్రకటనలు *

కావలెను

రికార్డు గుమాస్తా ఉద్యోగమునకు తే. 3-2-1964 తేదీ లోగా "సెక్రటరీ, మాన్సాను, పోర్టు, విజయనగరం-2" నకు పూర్తి నివేదములతో దరఖాస్తులు కోరబడు ఉన్నవి. జీతము విద్యానుభవములపై నిర్ణయింపబడును.

ప్రిన్సిపల్ మునిసిఫ్ కోర్టు, హోస్పేట
ఒరిజినల్ దావా నెం. 439/63
వాది: కాకాణాని వెంకటనుబ్బయ్య S/o వెంకయ్య, వైశ్య వర్తకం, కంప్లీ, హోస్పేట తాలూ
ప్రతివాది: సెదవాని భూమిపాల కొండరాయుడు S/o సుబ్బయ్య, మేజర్ బ్రదర్, రామలింగేశ్వరపేట, తెనాలి, గుంటూరుజిల్లా.
ప్రతివాదుల బాకీ క్రింద కాజలసినది రు. 589-50 బాకీసమాలుకై వాది ప్రతివాదిపై దావాలు వేసిన దావా 3-2-64 తేదీన ప్రతివాది కోర్టుకు హాజరగు నిమిత్తమై వాయిదా వేయబడినది. ఆనాడు ప్రతివాది హాజరుకానిచో దావా ఎక్స్‌పార్టీగా తీర్మానమగును.
ఎం. రంగనాథాచారి,
వాది తరఫు ప్లీడరు.

కావలెను

వెలకు 120 రూ॥ నుండి 220 రూ. జీతములు గల టెలిఫోను ఆపరేటర్లుగను, టెలిగ్రఫిస్టులుగను, వైర్‌లెస్ ఆపరేటర్లుగను, సిగ్నలర్లుగను, ఆఫీస్టెంటు స్టేషనుమాస్టర్లుగను. P.U.C. S.S.L.C; H.S.C; and Matric Pass or failed (boys&girls) శిక్షణ పొందుటకు కావలెను. 50 N.P.,లు M.O పంపిన ప్రాస్పెక్టస్ పంపబడును. Principal,
B. T. & T. T. College,
6/17 Line, Brodipet, Guntur-2.

వర్గ ప్రకటనలు

లైను ఒకటికి వార్షికి ... రు. 1-25
కనీసపు వార్షికి ... రు. 5-00

వివరములకు:
అడ్వర్‌టైజ్‌మెంట్ మేనేజర్,
ఆంధ్ర పత్రిక, మద్రాసు-1.

WANTED

A qualified & experienced person for the post of Cashier in a leading Newspaper concern in the city. Security essential–Apply to Box No. 342. C/o Andhra Patrika, Madras-1.

దక్షిణ రైల్వే, గుంతకల్లు డివిజన్

టెండరు నోటీసు నెం. XEN/21

ది ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్/వర్క్స్ టీ, సెక్షనల్ ఇంజనీర్/దక్షిణ రైల్వే, గుంతకల్లు వారు యీ క్రింది పనికి సీలు వేసిన టెండర్లు కోరుచున్నారు.

వరుస నెం.	పని వివరము	కంట్రాక్టు సుమారు విలువ	చెల్లించవలసిన ఎర్నెస్టు సొమ్ము
1.	గుంతకల్లు — ఎం. జి. డీసెల్ లోకో షెడ్ యొక్క డ్రైనేజికై స్టోన్-వేర్ పైపులు నష్టయి చేసి, వేయుట.	రు. 15,000/-	రు. 375/-

టెండరు ఫారములు జారీ చేయుటకు ఆఖరు తేదీ: 7-2-64 మ॥ 12-00 గం.
డివిజనల్ అకౌంట్సు ఆఫీసరు, దక్షిణ రైల్వే, గుంతకల్లువారికి ఎర్నెస్టు సొమ్ము డిపాజిటు చేయుటకు ఆఖరు తేది: 10-2-64 మ॥ 3-00 గం.
టెండర్లు అందుకొనుటకు ఆఖరు తేది: 12-2-64 మ॥ 2-30 గం.
టెండర్లు తెరచు తేది: 12-2-64 మ॥ 3-00 గం.

పై పనికి సంబంధించిన ఇరత వివరములు, టెండరు ఫారములు కావలసినవారు టెండరు ఫారము ఖరీదు క్రింద రు. 10/- లను డివిజనల్ అకౌంట్సు ఆఫీసరు, దక్షిణ రైల్వే, గుంతకల్లు వారికి గాని లేదా దక్షిణ రైల్వేమీది మరే స్టేషన్ మాస్టరుకు గాని చెల్లించి, పొందిన రసీదును దాఖలుపరిచి, ఎగ్జిక్యూటివ్ యింజనీరు/వర్క్స్ డీల్ ఫెసిలిటీస్, దక్షిణ రైల్వే, గుంతకల్లు, వారి ఆఫీసునుండి పొందవచ్చును. టెండరు ఫారములు యితరులకు అర్హమైనవి కావు.

దక్షిణ రైల్వే

టెండరు నోటీసు

ఈ క్రింద తెలిపిన స్టేషనులలోగల లోకో యార్డులలో 1-4-1964 నుండి 31-8-1965 వరకుగల 12 నెలల కాలములో బూడిద హాండిల్ చేయుటకున్నూ, సిండర్లు (కాలి కాని బొగ్గు ముక్కలు) యేరుటకున్ను సీలువేసిన టెండర్లు దాఖలుచేయ కోరబడుచున్నవి.

ఈ టెండర్లను సీలు వేసిన కవర్లలోను, నిర్ణీత ఫారములలోను దాఖలు చేయవలెను. ఈ ఫారములు కావలసినవారు డివిజనల్ సూపరింటెండెంటు (మెకానికల్), దక్షిణ రైల్వే, రాయపురం వారిద్వారా సదరు ఫారము ఖరీదు క్రింద పెట్టు ఒకటికి అయిదు రూపాయలు మాత్రము (యీ సొమ్ము ఏ పరిస్థితిలోను తిరుగు జమలుండు) డివిజనల్ చీఫ్ మాస్టర్, దక్షిణ రైల్వే, రాయపురం వారికి చెల్లించి పొందిన రశీదును దాఖలుపర్చి పొందవలెను.

ఈ క్రింద తెలిపిన ఒక్కొక్క పెద్దు నందు, హాండిల్ చేయవలసిన సుమారు పరిమాణము, ఒక్కొక్క టెండరు విలువ, టెండర్లు చెల్లించవలసిన యెర్నెస్టు సొమ్ము మొత్తము తెలుపబడియున్నవి. ఈ ఎర్నెస్టు సొమ్మును 21-2-1964 తేదీ మ॥ 3 గంటలలోగా డివిజనల్ చీఫ్ మాస్టర్, రాయపురం, దక్షిణ రైల్వే, వారికి చెల్లించవలెను.

పెద్దు పేరు	కావలసిన ఎర్నెస్టు సొమ్ము	ప్రతి నం॥లో హాండిల్ చేయవలసిన బూడిద సుమారు పరిమాణము ఘ॥ మీటర్లు	టెండరు సుమారు విలువ
(1)	(2)	(3)	(4)
	రు.		రు.
జేసిర్‌బిడ్జి	3000	15291	96500
రాయపురం	430	4485	8600
తుండియార్పేట మార్షలింగ్‌యార్డు	1800	13487	36000
పట్టాభిరాం మిలిటరీ సైడింగు	345	2018	6900
అరక్కోణం	3000	20388	66100
వాలాజా రోడ్	50	367	1000
మేల్‌పాకం	250	1121	5000
కాట్పాడి	980	8971	19600
జోలార్పేట	3000	19878	57500
బంగారుపేట్	400	3058	8000
మద్రాస్ ఎగ్మూరు	700	8155	14000
లాలపేట	175	2701	13500
చెంగల్పట్టు	675	4832	13500

టెండర్లను డివిజనల్ సూపరింటెండెంటు (మెకానికల్), దక్షిణ రైల్వే, రాయపురం, వారికి 25-2-1964 తేదీ మ॥ 3 గంటలలోగా దాఖలు చేసికొనవలెను.

టెండరు ఫారములకొరకై వెంటు మనియార్డర్లు 20-2-1964 తేదీ మ॥ 3 గంటల లోపల డివిజనల్ మేనేజర్, దక్షిణ రైల్వే, రాయపురం వారిచే ఒందుకొనబడవు. లయినా బూదా, స్వయముగా టెండర్లు కొనలచినవారు 21-2-1964 తేదీ మ॥ 12 గంటలవరకు డివిజనల్ పే మాస్టరు, దక్షిణ రైల్వే, రాయపురం వారికి టెండరు ఖరీదు చెల్లించవచ్చును.

టెండర్ల వివరాలు, ఎస్టిమేటు ఇన్‌కంటాక్టు చెల్లించిన సర్టిఫికేటు జతపర్చి నంపవలెను. లేకున్న టెండర్లు పరిశీలింపబడవు.

డివిజనల్ సూపరింటెండెంటు, (మెకానికల్) దక్షిణ రైల్వే, రాయపురంవారి ఆఫీసు నందు, 25-2-1964 తేదీన మ॥ 3-30 గంటలకు అప్పట్లో సదరు ఆఫీసులో హాజరైనట్టి టెండర్లు లేక వారి అధికారము పొందిన ప్రతినిధుల యెదుట టెండర్లు తెరువబడును.

ఏ టెండరునుగాని, లేక అన్ని టెండర్లనుగాని యే కారణము తెలుపకనే నిరాకరించే అధికారమును డివిజనల్ సూపరింటెండెంటు, దక్షిణ రైల్వే, రాయపురంవారు కలిగి వున్నారు.

రాయపురం.
17-1-1964

డివిజనల్ సూపరింటెండెంటు.
రాయపురం.

అద్దె విలువనుబట్టి ఇంటిపన్ను విధింపు

పురపాలక సంఘాధ్యక్ష మండలి అభిప్రాయం

హైదరాబాద్, జనవరి 28: ఆంధ్రప్రదేశ్ పురపాలకసంఘాధ్యక్షుల మండలి నిన్నసాయంత్రం శ్రీ మహమ్మద్ రహంతుల్లా అధ్యక్షతన సమావేశమై తిల్లా మునిసిపాలిటీల సమగ్ర బిల్లును పరిశీలిస్తున్న సమిష్టి పరిశీలన సంఘమునకు ఒకవిజ్ఞప్తిని సమర్పించాలని నిశ్చయించారు.

"ఆంధ్ర, తెలంగాణా ప్రాంతములనుండి దాదాపు 50 మంది పురపాలకసంఘాధ్యక్షులు సమావేశానికి వచ్చారు.

అందరు పూర్తిగా కార్యవర్గము సమావేశమై నివేదికలలోనూ చర్చించి అట్టి దాని రద్దుచేయాలని అభిప్రాయపడ్డారు. ఇల్లు మీద పన్నువిధింపు అద్దెలపై ఆధారంగా జరగాలని భావించారు.

సమన్వయంచేసే అధికారాలను, అజమాయిషీ అధికారాలను పురపాలక సంఘాధ్యక్షులకు అప్పగించాలని కోరారు. పదవీరీత్యా పురపాలకసంఘ సభ్యులయ్యే శాసనసభ్యులకు ఓటింగ్ అధికారం ఇవ్వకూడదన్నారు.

మునిసిపలు పరిపాలనాశాఖమంత్రి శ్రీ జలగం వెంకట్రావయ్య కొంతసేపు సమావేశానికి హాజరయ్యారు.

బోగ్గంపల్లి ప్రాజక్టు

హైదరాబాద్, జనవరి 28: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము మెదక్ జిల్లా, జహీరాబాద్ తాలూకా హుస్నాబాద్ గ్రామంలో బోగ్గంపల్లి ప్రాజక్టుకు సంబంధించిన రు. 8,54: 720 అంచనాలను మంజూరు చేసింది. పెద్దవాగు ప్రాజక్టు తాలూకు రు. 4.723 లక్షం అంచనాలను కూడా మంజూరు చేశారు.

మార్కెట్‌ధరలు

హైదరాబాదు

హైదరాబాద్, జనవరి 28

శ్రీ కొత్తూరు సీతయ్యగుప్త, ఉప్పుగూడ, హైదరాబాదు.

1. నన్నుబియ్యం	75/84
2. దొడ్డుబియ్యం	55/56
3. అక్కుళ్ళబియ్యం	56/67
4. సంబరు 19 బియ్యం	55/60
5. గొటి బియ్యం	50.52
6. నం. 24 బియ్యం	
7. ఎస్. కె. జి. బియ్యం	
8. కునుపు బియ్యం	
9. ఫిక్సీ బియ్యం	
10. తెల్ల జొన్నలు	46/50
11. దాసీ జొన్నలు	36/42
12. పచ్చ జొన్నలు	37/39
13. పసుపు	140/166
14. కందులు	61/65.75
15. ఎర్రకందులు	57/60
16. పెసలు	54/60
17. మినుములు	58/64.00
18. లంకలు	
19. శనగలు	52.50/53.50
20. ఉలవలు	30/31.50
21. బెల్లము	59/61.50
22. మిర్చి	120/210
23. చింతపండు	52/72
24. ఉలిగడ	16/23
25. గోధుమలు	65/74
26. ఎర్రగోధుమలు	
27. కుక్క గోధుమలు	55/60
28. కునుములు	48/51
29. నువులు	105/125
30. ఇలాతి పలుకు చిన్నవి	75/80
31. ఇలాతి పప్పు పెద్దది	102/103
32. ఆముదాలు	59/61.50
33. ఎత్తి గింజలు	34/40
34. నూనె	18 00
35. పెద్ద కందిపప్పు	86/88
36. చిన్న కందిపప్పు	81/83
37. పెసరపప్పు	83/85
38. శనగ పప్పు	80/81
39. సీస శనగ పప్పు	64/65
40. మినపప్పు	79/80
41. లంక పప్పు	63/64
42. ధనియాలు	85/95
43. ఇలాతికాయ	

వెండిమార్కెట్

హైదరాబాద్, జనవరి 28: సమ్మురాయ రాఘవులుగారి చంద్రయ్య వెండి బంగారం వర్తకులు, సిద్ధియూంబర్‌బజార్, హైదరాబాదు, ఫోన్ నంబరు 4890.

1. వెండి 1 కిలోగ్రాము రు. 262-00
2. వెండి 10 గ్రాములు రు. 2-65

మద్రాస్ మార్కెట్

వెండి ధరలు

మద్రాసు, జనవరి 28:

వెండి కిలోగ్రాం	రు. 264.00
వెండి చిల్లరదరు (10 గ్రాములకు)	2.67

వేరుశెనగ నూనె

మద్రాసు గిడ్డంగివద్ద చిల్లరగా

(100 కిలోగ్రాములు) రెడి రు	181.00

వేరుశెనగ పిండి

(72 కిలోగ్రాముల బస్తా) రు.	28.25

ఆముదం

(100 కిలో గ్రా) తిరువత్తూరు రు.	140

వేరుశెనగ కాయలు

మేలురకం పంట 80 కిలోగ్రాం బోల్డు	
సుపీరియర్	
శీతాకాలపు పంట రు.	76-00

కొబ్బరినూనె

(16.5 కిలోగ్రాం)	
క్విలన్ యం. యస్. రు.	50.50
ఆలోన్ రు.	49.00
రాజా రు.	49.00



సోవియట్‌లోని అట్లాస్ సైకిల్ ఇండస్ట్రీస్ కంపెనీవారు తాము ఉత్పత్తి చేసిన 18-వ లక్ష బైసికిల్‌ను భారత ఉపరాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుస్సేన్‌కు బహూకరించినప్పటి చిత్రం. ఉపరాష్ట్రపతి అట్లాస్ ఫ్యాక్టరీలో ఎలక్ట్రో ప్లేటింగ్ యంత్రాగార ప్రారంభోత్సవం జరపడానికి ఇటీవల సోవియట్ వెళ్లినప్పుడు ఈ బహూకరణ జరిగింది.

ప్రపంచం ఒలింపిక్స్:

దక్షిణాఫ్రికాకు ఆహ్వానంపై అనంతర పరిణామాలు

ప్రభుత్వం వైఖరిలో మార్పువచ్చిన సూచన

జొహన్స్‌బర్గ్, జనవరి 28: టోకియోలో జరుగగల ప్రపంచ ఒలింపిక్ పోటీలకు దక్షిణాఫ్రికాకు మొదట పంపిన ఆహ్వానాన్ని ఉపసంహరించుకొన్నట్లు అంతర్జాతీయ ఒలింపిక్ సంఘం నిన్న ప్రకటించింది.

అంతర్జాతీయ ఒలింపిక్ సంఘ మహాసభ యిక్కడ జరుగుతున్నది. జాతి వివక్షతపై సంఘ తీర్మానాన్ని దక్షిణాఫ్రికా ఒలింపిక్ సంఘం గౌరవించలేదని, అందుచేత ఆహ్వానాన్ని రద్దు చెయ్యడం జరిగిందని అంతర్జాతీయ సంఘం విశదపరచింది.

సంఘం అధ్యక్షుడు శ్రీ ఎవెరీ బ్రండేజ్ (అమెరికా) విలేకరులతో ముచ్చటిస్తూ గత అక్టోబర్‌లో బాడెన్‌లో అంతర్జాతీయ ఒలింపిక్ సంఘం ప్రకటించిన షరతులను దక్షిణాఫ్రికా యింకా అమలులోకి తీసుకొనిరాలేదని తెలియజేస్తూ సంఘంవారు ఒక తీర్మానం చేసినట్లు వెల్లడించారు.

దక్షిణాఫ్రికా ప్రభుత్వం, క్రీడారంగంలో జాతి వివక్షతను తొలగించేటట్లు చెయ్యవలసిందని దక్షిణాఫ్రికా ఒలింపిక్ సంఘాన్ని బ్రిటిష్ సమాచారం ముఖ్యంగా కోరివున్నది.

శ్రీ బ్రండేజ్ ఇంకా ఇలా అన్నారు:

"దక్షిణాఫ్రికాకు ప్రవేశం పూర్తిగా నిరాకరిస్తూ తలుపులు బిగించలేదు. సోమవారం నాడు ఒక తీర్మానం ఆమోదించారు. అందులో ఈ సమస్యపై మా అభిప్రాయాలను తెల్పడమూ, మా షరతులను నెరవేర్చే పక్షంలో తిరిగి రావచ్చునని విశదం చేశాము. తీర్మానాన్ని దక్షిణాఫ్రికా ఒలింపిక్ సంఘం అధ్యక్షుడు శ్రీ ఫ్రాంక్ బ్రాన్‌కు అందజేశాము కూడా."

దక్షిణాఫ్రికాలోని శ్వేత జాతీయులకు, శ్వేతేతరులకు ట్రయల్ పోటీలు నిర్వహించేందుకు ప్రభుత్వం అవకాశమే లేకుండా చేస్తే వేరొక చేంలో వాటిని నిర్వహించేందుకు దక్షిణాఫ్రికా జాతీయ ఒలింపిక్ సంఘం నిర్ణయించింది. ఈ ఇష్టయాన్ని అంతర్జాతీయ ఒలింపిక్ సంఘం నిన్నటి సమావేశంలో పరిశీలించింది.

ట్రయల్ పోటీలకు లేదా ఒలింపిక్ పోటీలకు హాజరయ్యే శ్వేత జాతి ఎథ్లెట్లకు, శ్వేతేతరులైన ఎథ్లెట్‌లకు "విసాలు" (ప్రయాణానుమతి పత్రాలు) మంజూరుచెయ్యగలమని దక్షిణాఫ్రికా ప్రభుత్వం విశదం చేసినట్లు నిన్నటి తీర్మానంలో విశదం చేశారు.

ఈ పరిణామాలన్నిట్నీ దక్షిణాఫ్రికా జట్టు నిరసిత జాతులను ప్రతినిధ్యం వహించగల జట్టు కాగలదని ఈ చేరుకు నిమ్మెన అభివృద్ధి దారవచ్చుంటనే చెప్పవచ్చునని తీర్మానం పేర్కొన్నది.

కలకత్తా టెస్ట్

కలకత్తా, జన 27: బుధవారంనుంచి యిక్కడ ప్రారంభం కాగల మూడవటెస్ట్ క్రికెట్ పోటీలో పాల్గొనడానికి భారత, ఇంగ్లండు క్రికెట్ జట్టుల సభ్యులు నేడు యిక్కడకు వచ్చారు.

భారత జట్టుకు ఎప్పటివలె మీడియమ్ ఫాస్ట్ బౌలర్ మంటూరంబన్‌కు అప్పగ్గతగా వుంటుందట్టి. అంటేగ ఆయన కరకత్తా రారేరు. ఆయన స్థానంలో పేస్ బౌలర్ రమాకాంత్ దేశాయ్ ఆడుతారు.

ఎటాచీమహమ్మద్ (భారతజట్టు కెప్టెన్), మంజ్రేకర్, బోర్డే, సుభ్రో, కుందరన్, జయసింహా, చుదాసు, సర్దేశాయి, హనుమంత్‌సింగ్, ఇంజినీర్, కృపాల్‌సింగ్, దేశాయ్, చేదు నర్సింగ్, పంగ్రేజిల్‌సహాయిస్తారు.

ఇంగ్లండు జట్టులోని స్పిన్నర్ ఎర్రెడ్, మూర్హిమోర్ తప్ప తక్కిన అందరూ కలకత్తా చేరుకొన్నారు.

రెండుజట్లు, బటగాళ్ళను విమానాశ్రయంలో క్రికెట్ అభిమానులు ఘనంగా స్వాగతమిచ్చారు.

గుంటూరులో రాష్ట్ర కుస్తీ పోటీలు

గుంటూరు, జనవరి 24: ఆంధ్ర రాష్ట్ర అమెచ్యూర్ అసోసియేషన్‌వారు గుంటూరులో ఫిబ్రవరి 2, 3 తేదీలలో రాష్ట్ర కుస్తీ పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ పోటీలలో పాల్గొనే గెలుపొందినవారినుండి 1964 ఫిబ్రవరిలో కలకత్తాలో జరుగు అఖిల భారత కుస్తీ పోటీలకు ఆంధ్రరాష్ట్రం ప్రతినిధులుగా ఎన్నుకోబడుదురని అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ ఎం. శ్రీహరిరావు ప్రకటించారు.

పోటీలలో పాల్గొనదలచినవారు అసోసియేషన్ అధ్యక్షునికి జనవరి 25 వ తేదీలోపల రు 2/- దరఖాస్తు రుసుములతోపాటు పంపవలయునని తెలియచేస్తున్నారు. (స్వ.వి)

న్యూయార్క్ ప్రతిమార్కెట్

న్యూయార్క్, జనవరి 27: మార్చి వాయిదా ధరలు నేడు ఇలా వున్నవి:

ప్రారంభం ధర	34 20
ముగింపు ధర	34 17

మద్రాసు వార్తలు

సమిష్టి నౌకా విన్యాసాల

మద్రాస్, జనవరి 27 భారత నౌకాదళం చెందిన నీటిలన్ను హిందూ మహాసముద్రపు లోని దూరప్రాచ్య రాయల్ నౌకాదళముతోకలసి సమిష్టి విన్యాసాలు చేయుటలని దూరప్రాచ్య రాయల్ నౌకాదళ అధిపతి అడ్మిరల్ సర్ డెన్మాన్ డ్రెయిర్ పేరు ఇక్కడ చెప్పారు.

శతచండీహోమం

మద్రాస్, జనవరి 28: శ్రీ కంచికామకోటి పీఠాధిపతి ఆశీర్వచనములో శ్రీ మహావాస్తు ఏవాడి రుద్రహోమ సంఘం జనవరి 27 నుండి శ్రీ శతచండీహోమం ప్రారంభించారు. పూర్ణాహుతి జనవరి 31వ జరుగుతుంది. ఫిబ్రవరి 1 నుండి 11 వ తేదీ శివరాత్రివరకు మహారుద్రయాగం జరుగుతుంది.

కుమారి ఇందిర భరతనాట్య ప్రదర్శన

మద్రాసు, జనవరి 26: నేటి సాయంత్రం ఆర్మీనయన్ స్ట్రీట్‌లోని గోఖలేహాల్లో కుమారి యు. ఇందిర (17) భరతనాట్య ప్రదర్శన జరిగింది. కళారంజని (రిజిస్టర్డ్) వారు ఈ నాట్య ప్రదర్శనను ఏర్పాటుచేశారు.

మద్రాసు స్టాక్ ఎక్స్ఛేంజి అధ్యక్షుడు శ్రీ ఎస్. నారాయణస్వామి అధ్యక్షత వహించారు.

కుమారి ఇందిర లలితమైన హావభావ విన్యాసాలతో, లయబద్ధమైన అడుగులతో సుమారు మూడు గంటలసేపు ప్రేక్షకులను ముగ్ధుల్ని కావించింది. కుమారి ఇందిర ఆంధ్రబ్యాంకు సబ్-మేనేజర్ శ్రీ యు. వై. నారాయణరావు కుమార్తె. ఆమె ప్రదర్శించిన అంశాలలో అలరిప్పు, జతిస్వరం, సాధిచేసే (సంచరత్నపృతి) శ్రీ అండాల్ మున్నగునవి ఉన్నాయి.

నాట్య ప్రదర్శన అంతటా కుమారి ఇందిరకు లభించిన సుశిక్షణ ప్రత్యేకమవుతూవచ్చింది. కుమారి వైజయంతీమాల, శ్రీ కె.ఎస్. దండాయుధపాణిపిళ్లై వద్ద కుమారి ఇందిర తొమ్మిదేళ్ళపాటు శిక్షణం చేసింది. నాట్యకళాలయంలో రెండేళ్ళకోర్సును పూర్తిచేసిన సందర్భంలో ఆమెకు అధ్యక్షుడు నాట్యకళాలయం తరఫున ఒక సర్టిఫికేటును, నాట్యకళామణి అనే బిరుదును ప్రదానం చేశారు.

ప్రారంభంలో కళారంజని గౌరవ కార్యదర్శి శ్రీ వి. ఎస్. పాండురంగ స్వాగత వచనాలు పల్కారు. అధ్యక్షుడు, శ్రీ దండాయుధపాణి, కుమారి ఇందిరలను పూలమాలలతో సత్కరించారు.

శ్రీమతి ఉస్మానాలీఖాన్ సేవా తత్పరత

క్రిసెంట్ ఆస్పత్రికి చెక్కు బహూకృతి

మద్రాసు, జనవరి 25: రెడ్ క్రిసెంట్ ఆస్పత్రి స్థావరకు సూత్రధారిగా శ్రీమతి ఉస్మానాలీఖాన్ చేసిన సేవలను ముఖ్యమంత్రి శ్రీ ఎం. భక్తవత్సలం, ప్రస్తుతించారు.

ఈ ఆస్పత్రి సహాయార్థం సేకరించబడిన ముత్యాలను చెక్కుల రూపంలో బహూకరించే సందర్భంలో నిన్నరాత్రి హారింగ్టన్ రోడ్డులోని 'కాటన్ బ్రూక్' వద్ద ఏర్పాటు చేయబడిన సభలో ప్రసంగిస్తూ, శ్రీమతి ఉస్మానాలీ యిచ్చిన సత్కారానికి అతిథ్యానికి ముఖ్యమంత్రి కృతజ్ఞత తెలిపారు. ఆహ్లాదకరమైన యీ ఉత్సవంలో పాల్గొనగలిగినందుకు ఆనందిస్తున్నానన్నారు. రెడ్ క్రిసెంట్ ఆస్పత్రి స్థావరలోను, దానిని అభివృద్ధికి తీసుకొని రావటంలోను శ్రీమతి ఉస్మానాలీఖాన్ ఉత్సాహశీలురై వ్యక్తిగత సహచరులతోకలసి కృషి సాగిస్తున్నారని ముఖ్యమంత్రి చెప్పారు.

సౌథ్‌ఎండ్ సొసైటీ అధ్యక్షుడు శ్రీ అహ్మద్‌మొహిదీన్ ఆరంభంలో ముఖ్యమంత్రికి, ఆరోగ్యశాఖమంత్రి శ్రీమతి జ్యోతి వెంకటాచలంకు, యితర అతిథులకు స్వాగతం చెప్పుతూ రెడ్‌క్రిసెంట్ ఆస్పత్రి ముఖ్యమంత్రికి, ఆరోగ్యశాఖమంత్రికి ఎంతో బుణపడివున్నదన్నారు. గత సంవత్సరం సెప్టెంబర్, నవంబర్ మాసాల్లో రెండు ప్రదర్శనలు ఏర్పాటు చేయటంద్వారా సేకరించినమొత్తాన్ని రెండుచెక్కులుగా మొదటిది రు 15413లను ఆస్పత్రి నిధులకు, రెండవది రు 500 లను శ్రీమతి కల్టబ్‌నాలాజాఖాన్ నిర్వహిస్తున్న "గిల్డ్ ఆఫ్ సర్వీస్" తాలూకు బాలవిహార్‌కు బహూకరించబడతామని శ్రీ మొహిదీన్ చెప్పారు.

తరువాత ముఖ్యమంత్రి మొదటిచెక్కును, ఆరోగ్యశాఖమంత్రి ఆస్పత్రి పోషకురాలు అయిన శ్రీమతి జ్యోతి వెంకటాచలంకు బహూకరించారు.

రెండవ చెక్కును ఆరోగ్యశాఖ మంత్రి, బాలవిహార్ కార్యకర్త శ్రీమతి విజ్ఞికి బహూకరించారు.

ఈ సందర్భంలో శ్రీమతి వెంకటాచలం ప్రసంగిస్తూ, శ్రీమతి ఉస్మానాలీఖాన్ కార్యతత్పరతను కొనియాడారు. ఆమె ఒక సత్కార్యాన్ని గురించి సాయపడుతున్నదన్నారు. రెడ్ క్రిసెంట్ ఆస్పత్రి లక్షరూపాయలదాకా సేకరింపబడ్డదనీ ప్రస్తుతం రద్దీగా ఉండే ప్రాంతంలో నడుపబడుతున్నదనీ ఆరోగ్య మంత్రి చెప్పారు. దానిని ప్రశాంతమైన ప్రదేశానికి తరలించి 100 పడకలతో విస్తరింపచేయాలని శ్రీమతి ఉస్మానాలీ ఆశిస్తున్నారన్నారు. ఇప్పుడు రు. 15 లేలు వసూలైంది కాబట్టి దీనికి సమాన మొత్తాన్ని ముఖ్యమంత్రి విరాళంగా యిస్తుంటగలరనే భావిస్తున్నానని శ్రీమతి జ్యోతి వెంకటాచలం తెలియజేశారు.

ఈ విందుకు అయిన వ్యయాన్ని శ్రీమతి ఉస్మానాలీఖాన్ స్వయంగా భరించారని, సొసైటీ అధ్యక్షుడు శ్రీ మొహిదీన్ వెల్లడించారు.

శ్రీ సయ్యద్ ఆలీ మహమ్మద్ వందన సమర్పణతో సమావేశం ఆటలైంది.

బ్రిటిష్ హైకమీషనర్

మద్రాస్, జనవరి 27: బ్రిటిష్ హైకమీషనర్ సర్ పాల్‌గార్ జాన్ కె.సి.ఎస్.ఐ. కె.సి.వి.ఓ., వారి భార్య జనవరి 30 తేదీన మద్రాస్‌కు వస్తారు.

31 వ తేదీ సాయంకాలం నాలుగున్నరకు మద్రాస్ విశ్వవిద్యాలయ విద్యార్థుల సమావేశంలో ప్రసంగించుతారు.

ఫిబ్రవరి మొదటితేదీన మద్రాస్‌నుంచి మధురైకు వెళ్తారు. ఫిబ్రవరి 3 వ తేదీన అణ్ణామలై విశ్వవిద్యాలయ విద్యార్థుల సమావేశంలో ప్రసంగించి 4 వ తేదీన మద్రాస్‌కు వచ్చి అదేరోజున ఢిల్లీకి బయలుదేరివెళ్తారు.

వివాహాలు

మద్రాస్, జనవరి 23: డాక్టరు సి. సత్యనారాయణగారు కుమారుడు చి. సర్వారాయప్రసాద్ బి. డి. ఎస్‌ను పటమటలంక పాప్పుల్లు శ్రీ పల్లారు కేశవరావుగారి కుమార్తె చి. సౌ. బృందాదేవితో 24 వ తేదీన పటమటలంక (విజయవాడ)లో వైభవంగా జరిగింది. ముహూర్తమునకు 25 వ తేదీ సాయంత్రము సత్కారమునకు బంధుమిత్రులు వేలుపురువచ్చి వధూవరులను ఆశీర్వదించారు.

శ్రీ జె. వి. సమయాజులుగారి కుమారుడు చి. శ్రీ. లక్ష్మీనారాయణశర్మ యం. కాం, బి. యల్ కు శ్రీ చెరువు రామకృష్ణశాస్త్రిగారి మనుమరాలు, శ్రీ చెరువు సీతారామశాస్త్రిగారి జ్యేష్ఠ కుమార్తె చి. సౌ. ఉదయ లక్ష్మికి జనవరి 25 వ తేదీన పట్టాభిపురం, గుంటూరులో వైభవముగా వివాహంజరిగింది. ఉదయం ముహూర్తమునకు సాయంత్రం సత్కారము నిందుకు బంధు మిత్రులు వేలుపురువచ్చి వధూవరులను ఆశీర్వదించారు.

మద్రాసు, జనవరి 27 కృష్ణాజిల్లా ఆరుగొలను వాస్తవ్యులు (శ్రీ కుందూరి సత్యనారాయణగారి కుమార్తె చి. సౌ. శ్రీదేవిని, కీ. శే. ముళ్లపూడి సింహాచలం గారి కుమారుడు, ప్రసిద్ధ రచయిత చి. ముళ్లపూడి వెంకటరమణకు ఇచ్చి ఆరుగొలనులోని కన్యాదాత వద్దనే 26 వ తేదీ ఉదయం వివాహమహోత్సవం జరిగింది. వేలుపురు బంధు మిత్రులు ముహూర్తానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

ఆలిండియా కేబిల్

హైదరాబాద్, జనవరి 27: ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి 29వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు లింగంపల్లిలో ఆలిండియా కేబిల్ కర్మాగారమును ప్రారంభిస్తారు.

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు: ఉ॥ 7; మ॥ 1.50; సా॥ 7;
ఆంగ్లంలో వార్తలు: ఉ॥ 8. మ॥ 1.30; సా॥ 6; రా॥ 9.]

గురువారం, జనవరి 30

హైదరాబాద్-ఎ

(405.4 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాతం 6-45 (విజయవాడనుండి రిలే) 6-55 నూక్తి ముక్తావళి 7-15 ఈ మానవుపాట 7-20 సంగీత శిక్షణ (హిందీ) 7-30 లలిత సంగీతం సి. వరలక్ష్మి 7-45 ఎస్. పి. వసంతకోకిల 8-15 విజయవాడ వరి

మ॥ 10-40 క్రికెట్ సమీక్ష 11-40 (విజయవాడనుండి రిలే) 12-10 ఉన్నత పాఠశాలకు (ఉర్దూ) 12-30 కార్మికుల కార్యక్రమం 1-00 స్త్రీలకు (ఉర్దూ) 1-30 లలిత సంగీతం: సి. వరలక్ష్మి 2-00 బి వరి 3-00 క్రికెట్.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాం. వా. 6-15 వస్తుతాంశం 6-20 మూల్ మూల్ 7-15 మరాటీ శ్రోతలకు 7-30 బి వరి 7-45 (మద్రాస్‌నుండి రిలే) 8-30 ఢిల్లీవరి 8-45 పంకజ్‌నాథ్ 8-55 ఢిల్లీవరి 9-30 (విజయవాడనుండి రిలే) 10-00 ఎస్. జి. రావు; పిడ 10-35 ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (బి)

(89.42 మీటర్లు)

ఉ॥ 6-30 ఎ వరి

(60.12 మీటర్లు)

8-00 ఎ వరి

(42 02 మీటర్లు)

మ॥ 10-40 ఎ వరి 12-10 కదంబం 12-30 ఎ వరి 1-00 షేక్ హుస్సేన్: క్లారినెట్ 1-30 ఎ వరి 2-00 షేక్ హుస్సేన్: క్లారినెట్ 3-00 ఎ వరి

(60.12 మీటర్లు)

సా॥ 6-00 ఎ వరి 6-20 గ్రామస్థుల కార్యక్రమం 7-30 ప్రపంచ సమస

ఫ్రాన్సు చే చైనా గుర్తింపు దురదృష్టకరం: భారత్, అమెరికాల అభిప్రాయం

రష్యా, పాకిస్తాన్ ల హర్షం: 3 నెలల్లో రాయబారుల నియామకం

న్యూఢిల్లీ, జనవరి 27 : కమ్యూనిస్టు చైనాను ఫ్రాన్సు గుర్తించటం పై ఇచ్చట అధికారవ్యాఖ్య వెలువడనప్పటికీ ఈ సమయంలో ఇట్టి గుర్తింపు దురదృష్టకరమని అతివిశ్వసనీయవర్గాలు పేర్కొన్నవి. ఫ్రెంచినిర్ణయాన్ని మాస్కో హర్షించింది. పారిస్‌చర్య దురదృష్టకరమని వాషింగ్టన్ విమర్శించింది. బ్రిటిష్ విదేశాంగశాఖ ఎట్టివ్యాఖ్య చెయ్యలేదు. పాకిస్తాన్ ఫ్రాన్సువైఖరిని సమర్థించింది.

భారత్‌పై దురాక్రమణను చైనా పాంచి పున్నందున పారిస్ నిర్ణయంతో చైనా సైనిక పాటవమేమీ పెరగబోదనే ఆశాభావాన్ని విశ్వసనీయ వర్గాలు వ్యక్తంచేసినవి.

పారిస్, పెకింగ్‌లనుంచి ప్రకటన

లండన్, జనవరి 27 : కమ్యూనిస్టు చైనాను ఫ్రాన్సు గుర్తించినట్లు, పారిస్, పెకింగ్‌లనుంచి ఒకేసారి ప్రకటన వెలువడింది.

ఉభయదేశాలూ దౌత్యసంబంధాలను నెరపుకోడానికి నిర్ణయించినవని, మూడువెల్లో రాయబారుల పేర్లను ప్రకటించగలవని ఫ్రెంచి విదేశాంగశాఖ ప్రకటించింది.

ఒక వార్తాడి ఎఫయిర్స్ త్వరలోనే పారిస్ నుంచి పెకింగ్‌కు బయలుదేరి వెళ్ళగలరని విదేశాంగశాఖ ప్రతినిధి అన్నారు.

తైవాన్‌లోని చైనా జాతీయప్రభుత్వాన్నే తాము బలపరచగలమని అమెరికా విదేశాంగశాఖ ప్రకటించింది.

కమ్యూనిస్టు చైనాను గుర్తించిన పాశ్చాత్య అగ్రరాజ్యాలలో రెండవది, బ్రిటన్ తర్వాతది, ఫ్రాన్సు.

పెకింగ్ ప్రభుత్వాన్ని ఇప్పటికి 47 రాజ్యాలు గుర్తించినవి.

దౌత్యసంబంధాల స్థాపనకు చైనా, ఫ్రాన్సులు సమష్టిగాచేసిన ప్రకటనను నవ చైనా వార్తానంస్థ పెకింగ్‌లో నేడు ప్రచురించింది. ఉభయులు సమ్మతిపై వాటిని చెరవుకొంటున్నట్లు ఆ ప్రకటనలో కలదు.

1949 లో చైనాలో కమ్యూనిస్టుల విజయానంతరం పిచ్చిన్నమైన సంబంధాలను ఇప్పుడు పునరుద్ధరిస్తున్నారంటే పారిస్‌లో ఏమీ ఆశ్చర్యం కలుగలేదు. రెండువారాల ముందునుంచే దీనిని ఆశిస్తున్నారు.

ఉత్తర అట్లాంటిక్ రక్షణవ్యవస్థకు ("నాటో") చెందిన బ్రిటన్, నార్వే, హాలెండు, డెన్మార్క్‌లు, పాశ్చాత్యరాజ్యాలలో పాత్రువున్న పాకిస్తాన్ పెకింగ్ ప్రభుత్వాన్ని గుర్తించి వున్నవి.

పాకిస్తాన్ ప్రశంస

కరాచీ, జనవరి 27: కమ్యూనిస్టుచైనాను ఫ్రాన్సు గుర్తించడం దక్షిణ ఆగ్నేయ ఆసియాలో శాంతి రక్షణకు దోహదకరమని పాకిస్తాన్ నేడు పేర్కొన్నది.

రెండుదేశాల మధ్య సంబంధాలను తిరిగి సక్రమపరచడంలో భాగమే ఆ గుర్తింపు అని పాకిస్తాన్ విధానంకూడా ఇదేనని విదేశాంగశాఖ కార్యాలయ ప్రతినిధి అన్నారు.

అమెరికా విమర్శ

వాషింగ్టన్ జనవరి 27: కమ్యూనిస్టు చైనాను (ఫ్రాన్సు గుర్తించడం దురదృష్టకరమని అమెరికా విదేశాంగశాఖ నేడు ప్రకటించింది.

ఫార్మోజాలోని జాతీయ చైనా ప్రభుత్వాన్ని ఇక ముందుకూడా తాము బలపరచగలమని విశదం చేసింది. ఫ్రాన్సు నిర్ణయం పట్ల విచారం వ్యక్తం చేసింది కూడా.

ఆగ్నేయ ఆసియాలోను, ఇతర మండలాలలోను చైనా కమ్యూనిస్టులు దురాక్రమణను, విద్రోహక చర్యలను ప్రోత్సహిస్తున్న సమయంలో ఫ్రాన్సు ఇటువంటి నిర్ణయం చెయ్యడం దురదృష్టకరమన్నది. శాంతి రక్షణకు తమహామీలను పాటించగలమని మరొకసారి విదితం చేసింది.

ఐక్యరాజ్య సమితిలో చైనా సభ్యత్వం మన్నన్నికి అమెరికా యింకా వ్యతిరేకమేనని విశదపరిచింది.

అమెరికా విదేశాంగమంత్రి శ్రీ డీన్‌రస్క్ నేడు టోకియోలో అధికారులతో ముచ్చటిస్తూ ఫ్రాన్సుమార్గాన్ని అమెరికా అనుసరించజాలదని ఖండితంగా చెప్పారు.

శాంతియుత సహజీవన సూత్రాన్ని పెకింగ్ లోపింపచ్చి తమ విధానానికే అంతిమ విజయమని ముండిపట్టు పట్టుతున్నదన్నారు. ఈ వైఖరి తప్ప అంటూ పెకింగ్‌ను పరిచెయ్యడం అవసరమన్నారు.

రష్యా సంతోషం

లండన్, జనవరి 27 : చైనాతో దౌత్యసంబంధాలు నెరపుకోడానికి ఫ్రాన్సు చేసిన నిర్ణయం సోవియెట్ రష్యాలో సంతృప్తి కలిగించినట్లు మాస్కో రేడియో ప్రకటించింది. వస్తుత అంతర్జాతీయ పరిస్థితులలో నన్నసత్యాలను ఫ్రాన్సు గ్రహించి శాంతంగా నిర్ణయాలు చేసిందన్నది.

ఇతర అంతర్జాతీయ సమస్యలపట్ల కూడా ఫ్రాన్సు ఇటువంటి వైఖరినే అవలంబిస్తే బాగా వుంటుందన్నది కూడా.

సోవియెట్ ప్రభుత్వ దినపత్రిక "ఇజ్వెస్తియా" ఫ్రెంచి అధ్యక్షులు డిగాల్ వైఖరిని మిక్కిలి హర్షిస్తూ, ఇతర అంతర్జాతీయ సమస్యల విషయంలోకూడా ఇదే వ్యవహరిస్తే మొత్తం ప్రపంచం లాభం పొందగలదన్నది.

లండన్ వైఖరి

లండన్, జనవరి 27 : కమ్యూనిస్టు చైనాను ఫ్రాన్సు గుర్తించడంపై అధికార పూర్వకమైన వ్యాఖ్యలుకాని, అనధికార వ్యాఖ్యలుకాని చెయ్యడానికి విదేశాంగశాఖ కార్యాలయం అంగీకరించలేదు.

"అది అంతా ఫ్రెంచిప్రభుత్వానికి సంబంధించిన వ్యవహారం. వ్యాఖ్యానించడం మా పని కాదు" అని కార్యాలయవర్గాలు అన్నవి.

ఫ్రాన్సు నిర్ణయం ప్రపంచశాంతిని పటిష్టపరచేయడానికి దోహదమివ్వగలదని సోవియెట్ విదేశాంగశాఖ ప్రతినిధి వ్యాఖ్యానించినట్లు మాస్కోవార్త.

బెల్గ్రేడ్ సుముఖత

బెల్గ్రేడ్, జనవరి 27 : కమ్యూనిస్టు చైనా ప్రభుత్వం వైదేశికనీతిలో నిర్మాణాత్మకమైన అంశాలు కొన్నిలేనప్పటికీ అన్నిదేశాలూ చైనాను గుర్తించడమే తమ అభిలాష అని యుగోస్లావియా ప్రభుత్వ ప్రతినిధి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

బాన్ వ్యాఖ్య

బాన్, జనవరి 27 : పాశ్చాత్య మిత్రరాజ్యాలు సకాలంలో చైనా-ఫ్రాన్సు సంబంధాలు గురించి, తదుపరి పరిణామాలు గురించి సమాలోచించుకొన్నమీదట ఫ్రాన్సు చైనాను గుర్తించివుంటే తాము సంతోషించి వుండేవారమని పశ్చిమజర్మనీ ప్రభుత్వం ఒక ప్రకటనలో పేర్కొన్నది.

ఫ్రెంచి చర్యవల్ల పాశ్చాత్యరాజ్యాల ఐక్యత దెబ్బతినదనే ఆశాభావాన్ని ప్రకటించిందికూడా.

మరికొన్ని దేశాల వైఖరి

బ్రస్సెల్స్: బెల్జియం విదేశాంగశాఖ ఎట్టి ప్రకటన చెయ్యకపోయినప్పటికీ సెనేట్ మాత్రం ఫ్రాన్సు నిర్ణయానికి సుముఖంగానే వున్నది.

ఆట్టావా: ఐక్యరాజ్యసమితిలో చైనాప్రవేశానికి అనుగుణంగా కెనడా వోటువెయ్యగలదని తెలుస్తున్నది.

వియన్తియన్: ఫ్రాన్సు నిర్ణయం ఆగ్నేయ ఆసియాలో సుస్థిరతకు దోహదమవ్వగలదని లావోస్ ప్రధాని శ్రీ సౌవన్నపౌమా ప్రకటించారు.

టోకియో: ఫ్రెంచిప్రభుత్వ నిర్ణయం పట్ల అంతర్జాతీయపరిస్థితిలో రాగల మార్పులను గమనించదలచింది. ఫ్రెంచి నిర్ణయం వల్ల స్వతంత్ర ప్రజాస్వామికరాజ్యాల ఐక్యత దెబ్బతినరాదని జపాన్ అభిప్రాయపడుతున్నది. కొమింటాంగ్ చైనాతో ఇకముందుకూడా మైత్రి నెరపుకోవాలని జపాన్ ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

కౌలాలంపూర్: తైవాన్‌లో సంబంధాలు తెంచుకోకుండా పెకింగ్‌ను ఫ్రాన్సు గుర్తించగలిగితే మలేషియాకూడా ఆ మార్గాన్నే అనుసరించగలదని మలేషియా విదేశాంగశాఖ ప్రతినిధి అన్నారు.

పెకింగ్‌ను గుర్తించాలని నిర్ణయించుకున్నప్పుడు ఫ్రెంచిప్రభుత్వం, పరోపాసమష్టి నివణిలోని ఆరురాజ్యాలమధ్య ఉండదగు సమైక్యతా భావాన్ని, అంతగా దృష్టిలో ఉంచుకోలేదని నివణిలో సభ్యత్వంకల దేశాలుగా తాము అనుకుంటున్నట్లు బెల్జియం, డచ్, ఇటలీప్రభుత్వాలు తెలియజేశాయని కొన్ని దౌత్యవర్గాల ద్వారా నేడు ఇక్కడ తెలియవచ్చింది.

ఈ వ్యాఖ్యలు, అందులోనూ దాదాపు 15 సంవత్సరాల క్రితమే చైనాను గుర్తించిన వెస్టర్‌లాండ్స్‌నుంచి రావడాన్ని అర్థంచేసికొనటం కొంత కష్టంగా ఉన్నదని ప్రభుత్వవర్గాలవారు పేర్కొన్నారు.

ఇదివరకు లండన్‌లో ఫ్రాన్సు రాయబారిగా పనిచేసిన శ్రీజీన్‌ఫావెల్ పెకింగ్‌లో రాయబారిగా నియుక్తు లవుతున్నట్లు అనధికార వార్తలు తెల్పుతున్నాయి.

అస్సాం సరిహద్దులో పాక్ రైఫుల్స్ అఘాయిత్యం

మాటువేసి భారత గస్తీలపై దౌర్జన్యం: ఒక హవిల్దారు మాయం

షిల్లాంగ్, జనవరి 27: గారోపర్వతాలు- మైమన్‌సింగ్ సరిహద్దుప్రాంతంలో తూర్పుపాకిస్తాన్ రైఫుల్ దళం మాటువేసి భారత గస్తీదళంతాలూకు ఇద్దరు భటులను గాయపరచింది. ఆతర్వాతనుంచి ఒక హవిల్దారు కన్పించడంలేదు.

ఈ సంఘటన నిన్న జరిగింది. గారో పర్వతాలు అస్సాంలో వున్నాయి. మైమన్‌సింగ్ తూర్పుపాకిస్తాన్ ప్రాంతం. ఈ సరిహద్దు ప్రాంతంలో తూర్పు పాకిస్తాన్ రైఫుల్‌బలం తాలూకు సైనికులు అల్పసంఖ్యాకవర్గం తాలూకు మనుష్యులను తరుముతూ వచ్చారు. అల్పసంఖ్యాకవర్గం మనుష్యులు ఇళ్లు వదిలిపెట్టుకొని భారతదేశంలో ప్రవేశిస్తూ వుండగా ఈ తరుముకు రావడం జరిగింది. ఈ సందర్భంలో ఆ కాందిశీకులకు, పాక్ సైనికులకు కొంత సంఘర్షణ నడిచింది. అప్పుడు తూర్పు పాకిస్తాన్ రైఫుల్ బలం తాలూకు మనుష్యులుగూడా భారత భూభాగంలో ప్రవేశించారు. మాటువేసి భారత సరిహద్దు గస్తీదళం తాలూకు హవిల్దారును తీసుకుపోయారు.

అస్సాం ప్రభుత్వం ఈ సంఘటనను గురించి తూర్పు పాకిస్తాన్‌కు తీవ్ర అభ్యంతరం తెల్పింది. దోషులను శిక్షించవలసిందని, పరిహారం ఇప్పించవలసిందని కోరింది.

బోర్నియోలో యుద్ధవిరమణ

జకర్తా; జనవరి 27 : బోర్నియోలో అవతలి పక్షంవారు యుద్ధ విరమణను పాటిస్తున్నంతకాలమూ తాముగూడా దానిని పాటిస్తూనే వుంటామని ఇండోనీషియా అధ్యక్షుడు నిన్న ఇచ్చట కంబోడియా అధినేత శ్రీ, సీహనోక్‌కు స్వాగతం ఇస్తూ విశదం చేశారు.

మనిలాలో మూడు రోజులపాటువుండి, శ్రీ సీహనోక్ నేడు ఇచ్చటకు వచ్చారు. ఈ సందర్భంలో అయనకు స్వాగతం చెబుతూ మలేషియా, సారవాక్, ఉత్తర బోర్నియో సరిహద్దులలోవున్న తమ సైన్యాలకు రెండు రోజులక్రితమే యుద్ధాన్ని విరమించవలసిందిగా ఉత్తర్వు చేశామని, ఉత్తర బోర్నియోలో పోరాటం సాగిస్తున్న ఇండోనీషియన్‌లకుగూడా ఇటువంటి ఉత్తర్వులే వెళ్ళాయని అన్నారు.

బాంకాక్‌లో జరిగే విదేశాంగ మంత్రుల సమావేశంలో మలేషియా సమస్యపై అధినాయక సమావేశం జరగడమో, జరక్కపోవడమో నిర్ణయంచబడుతుందని అని గూడా దా. సుర్లో చెప్పారు.

"మలేషియాను మేము ఎప్పుడు ఆమోదించలేదు. కాని ఈ మంతనాల సంగతి ఏమిటో రేల్చుకోగలము" అన్నారు.

పరిశ్రమలకు పుష్కలంగా విద్యుచ్ఛక్తి సరఫరా

మద్రాసు మంత్రి వెంకట్రామన్ హామీ: నగరంలో అల్యూమినియం రోలింగ్ మిల్లుకు శంకుస్థాపన

మద్రాసు, జనవరి 27: పరిశ్రమల అభివృద్ధికి కావలసిన విద్యుచ్ఛక్తిని సరఫరా చేసేందుకు ఇకమీదట మద్రాసు రాష్ట్రంలో ఎట్టి ఇబ్బంది ఉండదనీ, కుందా, మెట్టూర్ టర్మల్ థెర్మల్ విద్యుత్ విస్తరణ ప్రాజెక్టులవల్ల త్వరలోనే 1 లక్షా 55 వేల కిలోవాట్ల విద్యుచ్ఛక్తి అదనంగా లభించగలదనీ రాష్ట్రపరిశ్రమల మంత్రి శ్రీ ఆర్. వెంకట్రామన్ నిన్న ఇక్కడ తెలియజేశారు.

జేమ్స్‌లాల్ లిమిటెడ్‌వారు సుమారు రు 2½ కోట్ల వ్యయంతో తిరువొత్తియూర్ హైరోడ్డులో నిర్మించనున్నా అల్యూమినియంరోలింగ్ మిల్లుకు ముఖ్యమంత్రి శ్రీ ఎం. భక్తవత్సలం నిన్నసాయంత్రం శంకుస్థాపన చేసిన సందర్భంలో ఏర్పాటైనసభకు అధ్యక్షత వహిస్తూ ఆయన ఈ హామీ ఇచ్చారు.

ఈ మిల్లును కెనడాకు చెందిన అల్యూమినియం లిమిటెడ్ సంస్థ సాంకేతిక సహకారంతో 18 ఎకరాల భూమిలో నిర్మిస్తున్నారు. సాలుకు 3860 టన్నుల అల్యూమినం ఉత్పత్తిచేయడానికి అనుమతి పొందిన ఈ సంస్థ 1965 లో ఉత్పత్తి ప్రారంభిస్తుంది.

జేమ్స్‌లాల్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ హేం చంద్ కె. షా ముఖ్యమంత్రికి, పరిశ్రమలమంత్రికి, సభికులకు స్వాగతంచెబుతూ, పరిశ్రమాభివృద్ధి కార్యకలాపాలకు అంతరాయం లేకుండా విద్యుచ్ఛక్తి చౌకధరకు పుష్కలంగా లభించవలెయ్యాని, అప్పుడే మన పరిశ్రమలు పరిశోలపోటీకి తట్టుకుని నిలువ గలుగుతాయనీ విజ్ఞప్తిచేశారు. ఈ కర్మాగారాన్ని ప్రజలకు ఉపయోగకరమైన ప్రాజెక్టుగా ప్రభుత్వం ప్రకటించినందుకు కృతజ్ఞత వెల్లడించారు.

అల్యూమినియం పరిశ్రమలో జేమ్స్‌లాల్ సంస్థ మనదేశంలోనే కాక, విదేశాలలో సైతం ప్రముఖపాత్ర వహిస్తున్నదనీ, ప్రస్తుతం మద్రాసు, కలకత్తా, బొంబాయి నగరాలలోనూ, ఏడెన్‌లోనూ అన్నిహంగులూ కలిగిన అల్యూమినియం పాత్రల కర్మాగారాలు తమకు ఉన్నాయనీ శ్రీ హేమ్‌చంద్ తెలియజేశారు. అంతేకాక మద్రాసు, బొంబాయి, కలకత్తా, రాజమండ్రి, ఢిల్లీ, ఏడెన్ నగరాలలో అమ్మకం కార్యాలయాలు ఉన్నాయనీ, మనదేశంలోనూ, విదేశాలలోనూ కలిపి 10 వేలమందికిపైగా పనివారు తమ సదుకులు నిర్వహిస్తున్నారనీ కూడా చెప్పారు. ఈ రోలింగ్ మిల్లు ఉత్పత్తి ప్రారంభించాక కంపెనీ సిబ్బంది సంఖ్య రెట్టింపుగా పెరుగుతుందన్నారు.

ముఖ్యమంత్రి శ్రీ భక్తవత్సలం రోలింగ్ మిల్లుకు శంకుస్థాపన జరుపుతూ ఇలా అన్నారు. జేమ్స్‌లాల్ కంపెనీ బదుశతాబ్దాలుగా అల్యూమినియం పరిశ్రమలలో సుప్రసిద్ధమైన సంస్థగా ఉన్నది. అల్యూమినియం అత్యంత ప్రయోజనకరమైనలోహం. ఈ లోహంతో అయారైన పాత్రలకు, మనదేశంలోనే కాక విదేశాలలో సైతం మంచిగిరాకీ ఏర్పడింది. ఇందుకు జేమ్స్‌లాల్ సంస్థ ప్రధాన కారణమని నిస్సందేహంగా చెప్పవచ్చు.

"అల్యూమినియం పరిశ్రమకు విద్యుచ్ఛక్తి పుష్కలంగా కావలసి ఉంటుంది. విద్యుచ్ఛక్తి కొరత ఉన్నరోజులలో ఇలాంటి ఫ్యాక్టరీకి అనుమతి లభించేదికాదు. అల్యూమినియం ఉత్పత్తికి అత్యంత ప్రధానమైంది బాక్సైట్ ఖనిజం. ఆఖనిజం త్రవ్వకానికి 15 ఏళ్ళక్రితం ఒక సంస్థ ముందుకువస్తే విద్యుత్ కొరతవల్ల అందుకు అనుమతించే వీలులేకపోయింది. ఈనాడు మద్రాసు రాష్ట్రంలో అట్టి ఇబ్బంది ఉండదు. రక్షణ అవసరాలకు కూడా అల్యూమినియం బాగా ఉపయోగపడుతుంది. మద్రాసు రాష్ట్రంలో ఇదివరకు ఇలాంటి మిల్లు లేక పోటాటం కొరతగానే ఉంది. ఆ కొరతను తీర్చడానికి జేమ్స్‌లాల్ కంపెనీవారు సాహసించినందుకువారిని అభినందిస్తున్నారు.

సభాధ్యక్షుడు శ్రీ వెంకట్రామన్ ప్రసంగిస్తూ ఇంకా ఇలా అన్నారు:

"జేమ్స్‌లాల్ సంస్థ పెట్టు ఇబ్బందులను అధిగమించి నేడు ఈమిల్లు నిర్మాణాన్ని ప్రారంభించగలిగింది. అందుకు వారికి నాతుభాకాంక్షలు తెల్పుతున్నాను.

"అల్యూమినియం ఈనాడు అత్యద్భుతమైన లోహంగా పరిగణించబడుతోంది. అది సుమారు 4 వేల విధాలుగా ఉపయోగపడుతున్నట్లు అంచనా, విజ్ఞానశాస్త్రంఅభివృద్ధి చెందుతున్న కొద్దీదాని ప్రయోజనాలు ఇరవై ఎక్కువ అవుతాయనటంలో సందేహం లేదు. అల్యూమినియం పరిశ్రమకు విద్యుచ్ఛక్తి విరివిగా కావలసి ఉంటుంది. మద్రాసురాష్ట్రంలో త్వరలోనే మరో 1 లక్షా 55 వేల కిలోవాట్ల విద్యుచ్ఛక్తి లభించనున్నది. కాబట్టి ఇలాంటి పరిశ్రమలకు ఇకమీదట ఇబ్బంది ఉండదని హామీ ఇస్తున్నాను. మద్రాసు అల్యూమినియం కంపెనీ వచ్చే జూన్-జూలై మాసంనాటికి ఉత్పత్తి ప్రారంభిస్తుంది. అది సాలుకు 10 వేల టన్నుల అల్యూమినియం ఉత్పత్తి చేయగలుగుతుంది కాబట్టి ఈ రోలింగ్ మిల్లుకు కావలసిన లోహం పుష్కలంగా లభ్యమవుతుంది."

ఆల్కన్ ఆసియా లిమిటెడ్ (కలకత్తా) ప్రాంతీయ మేనేజర్ శ్రీ జి. ఇ. గ్రిఫిత్ ఇండియన్ అల్యూమినియం కంపెనీ(కలకత్తా) జనరల్ మేనేజర్ శ్రీ ఎ. ఎల్. సభర్‌వాల్, జేమ్స్‌లాల్ లిమిటెడ్ ఆర్థిక సలహాదారుడు శ్రీ పి. ఎం. పటేల్, తదితరులుకూడా ప్రసంగించారు.

జేమ్స్‌లాల్ లిమిటెడ్ మద్రాసు కార్యాలయం మేనేజర్ శ్రీ జె. పి. సంఘ్‌రాజ్‌కా వందన సమర్పణం చేశారు.

డిగాల్ 'ఆధిపత్యం'లో సమష్టి నివణిలో బ్రిటన్ చేరదు

—ప్రధాని హ్యూమ్ వివరణ

న్యూయార్క్, జనవరి 27 : ఫ్రాన్స్ ఆధ్వర్యంలో డిగాల్ అధికారంలో ఉండగా బ్రిటన్ ఐరోపా సమష్టి నివణిలో చేరదని బ్రిటిష్ ప్రధాని సర్ ఎలెక్ డగ్లస్ హ్యూమ్ నిన్న ఇక్కడ తెలిపినట్లు గో ఫ్రిట్ లో వెల్లడి చేశారు.

కొలంబియా బ్రాడ్‌కాస్టింగ్ సిస్టమ్స్, 'న్యూయార్క్ టైమ్స్' ప్రతినిధులైన ముగ్గురు అమెరికన్ జర్నలిస్టులుచేసిన ప్రశ్నలకు ఆయన జవాబులిచ్చారు. ఈ గోష్ఠి మూడురోజులక్రితం లండన్‌లో రికార్డు చేయబడినది.

బ్రిటన్ సమష్టి నివణిలో చేరే సమస్యను ఫ్రాన్సులో ప్రస్తుత ప్రభుత్వం అధికారంలో ఉన్నంతకాలం తిరిగి ప్రస్తావించేది లేదని, భవిష్యత్తులో ఆ సమస్య మళ్ళా తలెత్తితే అప్పుడు ఆ విషయమై పార్లమెంటు నిర్ణయించుకోవలసి ఉన్నదని సర్ హ్యూమ్ తెల్పారు.

ఫ్రాన్స్ నాటో కూటమి రాజ్యాలలో అధికసంఖ్యాక రాజ్యాల అభీష్టానికి వ్యతిరేకంగా చైనాను గుర్తించటంవల్ల అట్లాంటిక్ కూటమిలో కొంత అశాంతి ఏర్పడినట్లు కన్పించటంలేదా అని ప్రశ్నించగా ఆయన బ్రిటన్ సైతం చైనాను గుర్తించిందని, ఈ విషయంలో బ్రిటన్, అమెరికా విధానాలు భిన్నమైనవని చెప్పారు. బ్రిటన్, ఏ దేశాన్నైనా గుర్తించిందంటే అక్కడ తమవారిని ఉంచుతుందని మాత్రమే అర్థమని ఆయన తెల్పారు.

క్యూబాకు సంబంధించిన బ్రిటిష్ విధానాన్ని గురించి మాట్లాడుతూ బ్రిటన్ క్యూబాకు యుద్ధ పరికరాలు చేటిని పంపలేదనీ, మామూలు వస్తువులను మాత్రం పంపిందని తెల్పారు. అదేగాక ప్రజలకు ఎక్కువ సుఖాలను కల్గించినప్పుడు వారిలో కమ్యూనిస్టు భావాలు తగ్గుతాయని కూడా వాదించవచ్చునని ఆయన అన్నారు.

అమెరికా, పశ్చిమ జర్మనీల సహకార సంబంధాలకు తాను ఎక్కువ ప్రాధాన్యత నిస్తున్నట్లు ప్రధాని నొక్కివక్కాణించారు. జర్మనీస్వేచ్ఛా, స్వాతంత్ర్యాలలో నిలబడటానికి అమెరికా, బ్రిటన్, యావత్తు నాటోకూటమి పాటుపడాలని తాను కోరుతున్నానని ఆయన తెల్పారు.

రష్యాలో ఉద్రిక్తతలను తగ్గించుకునే కృషిలో ఎదురవుతున్న చిక్కులను ఆయన వివరించారు. ఆసియాలో దాడిని నివారించటానికి సంబంధించిన సమస్యలు సత్ఫలితాలను తీసుకువిరాగల అంశాలని ఆయన అన్నారు.

నాటోదేశ అణ్వస్త్రాలన్ని ఏర్పాటు చేసుకునే సమస్యనుగూర్చి ప్రశ్నించగా ఆయన ఈ విషయంలో బ్రిటన్ ఇంకా నిర్ణయం తీసుకోవాల్సి ఉన్నదన్నారు. బ్రిటన్ ఈ ఉద్దేశాన్ని అంగీకరిస్తే బ్రిటన్ తన బాంబర్లు, పోలారిస్ జలాంతర్గాములను నాటోకు అప్పగించాలని దానిభావమని ఆయన తెల్పారు. అటువంటి సందర్భంలో బ్రిటన్ చెప్పే అభ్యంతరం ఒక్కటేదని, బ్రిటిష్ ప్రభుత్వం తీర్మానించినప్పుడు బ్రిటన్ తన అణ్వస్త్రాలను ఉపసంహరించుకునే వీలు ఉండాలని ఆయన అన్నారు.

బడుగురాజ్యాలకు టారిఫ్ రాహితీలు

న్యూఢిల్లీ, జనవరి 24 : అభివృద్ధిచెందుతున్న దేశాలు తమ దేశంలో ఉత్పత్తిమైన సరుకులను ఎగుమతిచేసుకోవటానికి టారిఫ్ సుంకంలో గణనీయ నివ్వాలనే ప్రతిపాదనను జరోపాసమష్టి ఒక్కటే మాత్రప్రాయంగా అంగీకరించింది. ఒక అధికార ప్రతినిధి వెల్లడి చేశారు.

అభివృద్ధిచెందిన ఇతర రాజ్యాలుకూడా ఈ సూత్రాన్ని అంగీకరిస్తే వ్యాపారం, టారిఫ్‌లకు సంబంధించిన సాధారణ ఒప్పందం (గాట్) క్రింద పంపబడే సరుకులకు వచ్చే గాట్ సమావేశంలో ఈ విధంగా ఒక నవరణ ప్రతిపాదించ బడవచ్చునని ఆయన తెల్పారు. ఆ నవరణ కార్యరూపం దాలిస్తే అది భారత్ వంటి అభివృద్ధిరాజ్యాలు తమ వ్యాపారాన్ని విస్తరించుకోవటానికి సాయపడుతుంది.

ప్రపంచంలోని భారతరాయబారులకు శ్రీ కె. పి. లాల్‌జరోపసమష్టి నివణిలోని రాజ్యాలవారిలోజరిపిన సంప్రతింపుల ఫలితంగా ఆ రాజ్యాలు 1964 జనవరి 1 వ తేదీనుండి టారిఫ్ లేయాకు, మరో 12 వస్తువులపై టారిఫ్ సుంకాన్ని తొలగించాయి.

జనుము సరుకుల విషయంలో భారత్, సమష్టి నివణిరాజ్యాలు ఉభయులకు లాభదాయకమైన పరిష్కారాన్ని సాధించవలసి ఉన్నదని ప్రతినిధి తెల్పారు. భారత్, పాకిస్తాన్ జనుము ఎగుమతులు సమష్టినివణి రాజ్యాల జనుము పరిశ్రమకు నష్టం కల్గించని విధంగా దీనిని పరిష్కరించాలని ఆయన అన్నారు.

ట్రాన్సిస్టర్

రు. 68/- మాత్రమే

జపాన్‌లో తయారైన గ్యారంటీతో అన్ని ట్రాన్సిస్టర్లు. రోడ్డుమీద నడుస్తూ సంగీతం వినండి. పెద్ద రేడియోవలె శ్రవణం గలదు. ఉచితవాటలాగుకు ఇంగ్లీషులో వ్రాయండి:

బాక్సు నెం. 184,
C/o ఆంధ్ర పత్రిక, మద్రాసు-1.

నోటిఫికేషన్

శ్రీ రాజరాజేశ్వరస్వామి దేవాలయ టిప్పెస్టరీ, వేములవాడ, కరీంనగర్‌జిల్లా వద్ద మెడికల్ ఆఫీసర్ ఉద్యోగానికి అర్హులైనమెడికల్ ప్రాక్టీషనర్లవద్దనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. ఉద్యోగము ప్రభుత్వము వారిది కాకున్నను ప్రభుత్వము వారిచే అనుమతింపబడిన జీతంస్కేలు మరియు యితర అలవెన్సులు లభ్యమగును. ఇతర వివరములను డైరెక్టర్ ఆఫ్ ఎన్‌డోమెంట్సు, కింగ్ కోఠీ రోడ్, హైదరాబాదు-1 వారి ఆఫీసునుండి పొందవచ్చును. అన్ని దరఖాస్తులను, డైరెక్టర్ ఆఫ్ ఎన్‌డోమెంట్స్, కింగ్ కోఠీ రోడ్, హైదరాబాదు-1 వారికి తేదీ 15-2-64 వరకాని అంతకుముందుగానాని అందునట్లు పంపవలెను. ఇంటర్వ్యూకై అభ్యర్థులు తమ సొంత ఖర్చుమీద హాజరు కావలసియుండును.

సం. కె. ఆర్. రెడ్డి,
అసిస్టెంటు సెక్రటరీ,
బోర్డు ఆఫ్ రెవిన్యూ (ఎన్‌డోమెంట్స్)

ఆంధ్రప్రదేశ్ ఫారెస్టు డిపార్టుమెంటు

వేలము నోటీసు

యీపనస్సందిపి యిందుమూలముగా తెలియజేయునది యేమనగా:-

చిత్తూరు టౌన్, కొంగారెడ్డిపల్లి 2-8-2 నెంబరు గల యింటిలో యిందు గవర్నమెంటు శాండలుఫుడ్, సేలుడిపోలో సుమారు (11) పదకొండు మెట్రిక్ టన్నుల సైజులు క్లిన్డు శాండలుఫుడ్ 1964 వ సం. ఫిబ్రవరినెల 10వ తేదీ, సోమవారం, పుదయం 11 గంటలకు శ్రీ చిత్తూరు జిల్లా పదమటి అటవీశాఖాధికారిచే బహిరంగముగా వేలము వేయబడును.

వివరములను తెలిసికొన గోరువారు శ్రీ చిత్తూరు జిల్లా పదమటి అటవీశాఖాధికారిని వేరులో, లేక పత్రద్వారా గాని వ్రాసి తెలిసికొనవచ్చును.

(సం) డి. యస్. గంగాశేఖర్,
చిత్తూరు, 20-1-64 } చిత్తూరుజిల్లా పదమటి అటవీశాఖాధికారి, చిత్తూరు.

ఆంధ్రా యూనివర్శిటీ, వాల్తేరు.

No. AA1/3204/63/21-1-1964

టెండరు నోటీసు

100 మంది విద్యార్థులకు రగినట్టి ఒక హాస్టలు బ్లాకును నిర్మించుటకు గాను సీలు వేయబడిన టెండర్లను రిజిస్ట్రారు, ఆంధ్రా యూనివర్శిటీ, వాల్తేరువారికి 20-2-64 తేదీ సా॥ 4 గంటలవరకు అందుకొనబడును.

షెడ్యూల్సు మరియు స్పెసిఫికేషనులు కావలసినవారు వాటి ఖరీదుక్రింద రు. 150/- వంతున చెల్లించి, రిజిస్ట్రారుకు దరఖాస్తు చేసి పొందవచ్చును.

(ఎ. శ్రీరామదాస్)
ఆక్టింగ్ రిజిస్ట్రార్.

టెండరు నోటీసు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

గూడూరు గవర్నమెంటు సిరామిక్ ఫ్యాక్టరీకి 1964-65 సంవత్సరమునకు ఈ క్రింద తెలిపిన స్టోర్సు ముడి సరకులు సప్లయి చేయుటకు సీలుచేసిన టెండర్లు 3-3-1964 తేది సాయంత్రము 3-00 గంటలలోగా కోరబడుచున్నవి. నెల్లూరు జిల్లా, గూడూరు గవర్నమెంటు సిరామిక్ ఫ్యాక్టరీ, సిరామిక్ ఎక్స్‌పర్టు వారినుండి 2-3-64 తేదీలోగా కావలసిన సరకుల వివరములు, సప్లయి షరతులు, మరియు యితర వివరములుగల స్పెసిఫికేషనులు కావలసినవారు, అమ్మకపుపన్నులతో సహా రు. 2-04 న.పై. మణియార్డరు ద్వారా చెల్లించి పొందవచ్చును. ఈ సామ్ము తిరుగా వాపస్ యివ్వబడదు.

1. (1) చైనాక్లే (2) బాల్‌క్లే (3) ఫైర్‌క్లే (4) క్వార్ట్సు (5) పెల్స్‌పార్ (6) ఎండుగడ్డి (7) ఫిల్టరుస్టోన్.

2. గూడూరు రైల్వే స్టేషనునుండి గవర్నమెంటు సిరామిక్ ఫ్యాక్టరీకి ముడి సరకులు, వాగన్లనుండి దింపి ఫ్యాక్టరీకి రవాణా చేసి నెట్టు కట్టుటకు.

3. ఫ్యాక్టరీలో కాలిన బొగ్గునుండి సిండర్లు వేరుచేసి వాటిని కొనుగోలు చేయుటకు.

వాణిజ్య పరిశ్రమలశాఖా తైరెక్టరు
(ఆంధ్రప్రదేశ్)

గుంటూరు జిల్ల

గంటల పంచాంగం

శ్రీ శోభకృతు నం॥ మాఘ బహుళ పాడ్యమి

1964 సం॥ జనవరి 29 బుధవారం

బు॥ పాడ్యమి రా. 3-0. పుష్య మి ప. 8-10; పర్వమి రా. 8-22 ల 9-54 క.

ఈ పిదియ జనవరి 30 గురువారం

గు॥ విదియ రా. 1-38; ఆశ్లేష ఉ. 7-3; మఘ తె. 6-7; పర్వమి సా. 6-45 ల 8-19 క.

ఆంధ్రపత్రిక

ఒరులేయని యొసరించిన
వరవర యప్రియము తన మనంబునకుం దా
కొరులకు నవి సేయకునికి
పరాయణము పరమధర్మపథములకెల్లన్.
(మహాభారతము)

శ్రీ శోభకృతు నం॥ మాఘ బహుళ
పాడ్యమి
బుధవారం

ఫ్రాన్సు నిర్ణయం

ఫ్రాన్సు కమ్యూనిస్టు చైనాను గుర్తించింది; ఒక దేశాన్ని మరో దేశం గుర్తించడం ఆ దేశం సాంతవిషయం గనుక ఇందులో తప్పేమీ లేదని వాదించడం తేలికే. అయితే, ఫ్రాన్సు ఒంటరి దేశంకాదు; ఇప్పుడు ఆ దేశం గుర్తించిన చైనాకూడా సాధారణ దేశంకాదు. ఆ దేశాన్ని గుర్తించడమే, ముఖ్యంగా పాశ్చాత్య రాజ్యాలకు, ఒక పెద్దసమస్యగా తయారై పోయింది. పాశ్చాత్య దేశాలన్నీ రక్షణవిషయంలో నేమి, రాజకీయ విషయాలలో నేమి ఒక పద్ధతిలో పనిచేస్తున్నాయి. ఇప్పుడు ఫ్రాన్సు ఈ దేశాలతో వేటితోను సంప్రదించకుండా చైనాను గుర్తించింది; ప్రధానంగా అమెరికా సలహాను పాటించకుండానే ఈపని చేసింది.

ఫ్రాన్సు చైనాను గుర్తించరాదని ఎవరూ అనరు; అనలేరు. కాని అందుకు ఇది తగిన సమయమా అన్నదే ప్రశ్న. ఒక్క అమెరికాయేగాక, భారత దేశంలోకూడా చాలామంది ఇది సమయంగానిసమయంలో జరిగిన నిర్ణయం అని భావిస్తున్నారు. ఇందుకు చాలా కారణాలు లేకపోలేదు: (1) చైనా సభ్యమార్గాలను అనుసరించి తనకు ఇతర దేశాలతో వున్న సమస్యలను పరిష్కరించుకోడానికి సిద్ధపడడం లేదు. (2) ప్రపంచంలో అన్ని రాజ్యాలు ఉద్రేకాలు ఉపశమించాలనికోరుతూ అందుకోసం ప్రయత్నాలు చేస్తూవుంటే, చైనామాత్రం వాటిని వ్యతిరేకిస్తున్నది. (3) మార్చి లడ్వాస్త్ర సంధిని చైనా తిరస్కరించింది. (4) అంతర్జాతీయ పరిస్థితానికయుద్ధమే మార్గమని చైనా ప్రచారంచేస్తున్నది. ఇన్ని కారణాలు ఇట్లా వుండగా ఇప్పుడు చైనాను, అట్లాంటిక్ మండలానికి చెందిన ఒక ప్రధాన రాజ్యం, భద్రతామండలిలో శాశ్వతసభ్యత్వంగల రాజ్యం గుర్తించడం అంటే చైనా నిరసిత ధోరణులను ప్రోత్సహించడమే అవుతుంది. ఇప్పుడు ఫ్రాన్సు చేసిన పనివల్ల చైనాకు సభ్యతకు బదులు దర్పమే ఎక్కువ అవుతుంది.

అంతేగాక, ఇప్పుడు చైనా చైనాల సమస్యకూడా ఒకటి వుంది. ఒక పైపున ఫ్రాన్సు ఫార్మోసాలోని చాంగ్‌కైషేక్ ప్రభుత్వాన్ని గుర్తించివున్నది. ఇప్పుడు కమ్యూనిస్టు చైనాను గుర్తించడంవల్ల భద్రతామండలిలో తన ప్రతిష్ఠపైన, తన విధానంపైన తానే ప్రాన్సు దెబ్బ తీసుకున్నదవుతున్నది. ఎటువంటి మరతులు లేకుండా పరిగణన జరిగిందంటే, అందులో అర్థం లేదు. కమ్యూనిస్టు చైనా ఇప్పటి నరకు రెండుచైనాల సిద్ధాంతాన్ని ఆమోదించలేదు. చైనా అంటే తామేగాని మరి ఒక చైనా లేదని పెకింగ్ అధికారులు వాదిస్తున్నారు. ఇందుకు ఫ్రాన్సు సమ్మతించిందా? సమ్మతించని పక్షంలో, ఏవిధంగా గుర్తించింది? ఈ విషయాలేవీ ఇప్పుడు వెలువడిన అధికార ప్రకటనలో లేవు. అందువల్ల ఇందులో ఏదో లోపాయికారీ వ్యవహారం ఇమిడి వున్నదనే అర్థంచెప్పుకోవలసి వస్తున్నది.

4 వ ప్రణాళికకు రష్యా సహాయం

భారీ పరిశ్రమల అభివృద్ధికి వీలు

మాస్కో, జనవరి 27: భారతదేశపు నాలుగవ పంచవర్ష ప్రణాళికకు తాము ఎంత ఆర్థిక సహాయం ఇవ్వదలచింది వివరాలను సోవియట్ ప్రభుత్వం ఇప్పుడు ఆయాదు చేసినట్లు విశ్వసనీయవర్గాలద్వారా తెలిసింది.

సోవియట్ ప్రభుత్వం తమ దేశంలో ఇంకో రెండేళ్ల తరువాత అమలు జరపబోయే 4 వ పంచవర్ష ప్రణాళికలో తగినంతమొత్తం కేటాయించిందట. ప్రస్తుతం రష్యాలో సప్తవర్ష ప్రణాళిక అమలు జరుగుతున్నది. ఇది ఇంకో రెండేళ్ళలో పూర్తి అవుతుంది. ఆ తరువాత ఎక్కడ పూర్వాలలో పంచవర్ష ప్రణాళిక మొదలై 4 వ పంచవర్ష ప్రణాళిక అమలులోకి వస్తుంది.

భారతదేశపు నాలుగవ పంచవర్ష ప్రణాళికకు రష్యా బట్టే ఆర్థిక సహాయం ప్రధానంగా భారీ పరిశ్రమల అభివృద్ధికేనని, భారతదేశం ఆర్థికస్వాతంత్ర్యానికి పునాదులు వేయాలంటే భారీ పరిశ్రమల అభివృద్ధి చాలా ముఖ్యమని రష్యా అనుకుంటున్నదని అభిజ్ఞవర్గాలవారు చెప్పారు.

"మొదటినుంచీకూడా రష్యా సోవియట్ సహాయం, పబ్లిక్ రంగంలో భారీ పరిశ్రమల అభివృద్ధికే ఉద్దేశింపబడింది. ఉక్కు, భారీ యంత్ర నిర్మాణం, సూచి పరిశ్రమ ఈ మొదలైన అనేకం సోవియట్ సహాయంలో స్థాపించబడుతున్నాయి." నాలుగవ ప్రణాళికలో రష్యా సహాయంకూడా పబ్లిక్‌రంగంలో కీలక పరిశ్రమల అభివృద్ధికి బాగా తోడ్పడుతుంది" అని ఈ వర్గంవారు అన్నారు.

అణ్వాస్త్రవ్యాప్తి నిరోధం

షరతులు లేకుండా చర్చలకు సోవియట్ యూనియన్ సిద్ధం

జినీవా, జనవరి 28: అణ్వాస్త్రవ్యాప్తి నిరోధించటంలో షరతులేవీ లేకుండానే ఒప్పందపడికిని చర్చించి సంతకాలు చేయటానికి సిద్ధంగా ఉన్నట్లు సోవియట్‌యూనియన్ నిన్న స్పష్టంచేసింది.

ఉత్తర అట్లాంటిక్ రక్షణకూటమి యొక్క అణ్వస్త్రబలాన్ని ఏర్పాటు చేయాలనే తన పథకాన్ని అమెరికా వదులుకుంటే తప్ప, సోవియట్‌యూనియన్, యిటువంటిదాన్ని చర్చించదని పార్శ్వత్వప్రతికల ప్రచిన వార్తలను, 17 రాజ్యాల నిరాయుధీకరణ సమావేశం సహాధ్యక్షుడు సోవియట్ ముఖ్యప్రతినిధి అయిన శ్రీ నరాపిక్స్ ఖండించారు.

నిన్న 63 నిముషాలపాటు జరిగిన సమావేశంలో మసూర్ (ప్రతినిధులు-రుమేనియా బల్గేరియా, పై జీరియా - మాత్రం మాట్లాడారు.

ఏప్రిల్‌లో భారత్‌కు థాంట్ రాక

వర్జీనియా, జనవరి 27: నవంబర్ వర్జీనియా శ్రీ థాంట్ ఏప్రిల్‌నెలో భారతదేశానికి రానున్నారని తెలుస్తున్నది. "ఆజాద్ ఉపన్యాసకులు" భారతప్రభుత్వం అయన్ను ఆహ్వానించింది. ఈ సందర్భంలో ఆయన పాకిస్తాన్ లాఫ్ మినిస్టాన్, నేపాల్‌లోగూడా పర్యటించవచ్చునని తెలుస్తున్నది.

నెహ్రూ ఆరోగ్యం

న్యూఢిల్లీ, జనవరి 27: వైద్యపరీక్ష చేయించుకోవలసినదిగా ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ నేడు అభిలాషతో వైద్య పరిక్షత్తుకు వెళ్లారు. భువనేశ్వర్‌నుంచివచ్చిన తర్వాత ఇట్లా పరీక్షకోసం శ్రీ నెహ్రూ అస్పత్రి వెళ్ళడం ఇదే మొదలు. ఇంటివద్దకు ఇంటికివచ్చి ప్రధానమంత్రిని పరీక్షించి పోయారు.

చవన్‌తో మౌంట్‌బాటన్ చర్చలు

న్యూఢిల్లీ, జనవరి 27: రక్షణమంత్రి శ్రీ చవన్‌తో లార్డ్ మౌంట్‌బాటన్ నేడు చర్చలు జరిపారు. ఈ చర్చలలో రక్షణకార్యదర్శి త్రివిధ బలాధినాయకులుగూడా పాల్గొన్నారు.

వస్తువుల ఎగుమతికి అధిక ప్రోత్సాహం

మనూభాయి షా హామీ: ప్రదర్శనశాల స్థాపనకు నాగప్పన్ భూరి విరాళం

మద్రాస్, జనవరి 28: అంతర్జాతీయ వ్యాపార మంత్రి శ్రీ మనూభాయిషా నేడు భారత జీవనోద్యోగాన్ని తోళ్ళపరిశ్రమను సాంకేతికముగా, శాస్త్రీయంగా అభివృద్ధి చెందుటకు తోడ్పడవలసిందిగా పారిశ్రామికంగా దేశాలకు విజ్ఞప్తి చేశారు.

కేంద్ర తోళ్ళ పరిశోధనాసంస్థ ఆవరణలో భారతీయ తోళ్ళ ప్రదర్శనమును ప్రారంభిస్తూ తోళ్ళఎగుమతి వ్యాపారంపదర్శనమున భారత ప్రభుత్వము సుస్థిరమైన విధానమును అవలంబించగలదన్నారు.

"విదేశాలలోని తోళ్ళపరిశ్రమకు ముడిసరుకు ఇబ్బంది కలిగించడము మా అభిమతముగాదు. అయినా తయారు అయిన పదునుచేసినతోళ్ళను, తోలుదుస్తులను ఎగుమతి చేయుటకు శ్రద్ధవహిస్తాం. సమ్మతులను 42 కోట్ల రూపాయలతో పదునుచేసిన చర్మాలు, తోళ్ల ఎగుమతి 4½ కోటు మాత్రం వుంది. ఇది సిగ్గుపడవలసినవిషయం" అని శ్రీ మనూభాయిషా అన్నారు.

శ్రీ షా ఇంకా ఇలా చెప్పారు: "ఇట్లాంటి ప్రదర్శనము ఏటా జరుగుతుందని ఆశిస్తున్నాను. మనదేశము విదేశవ్యాపారానికి ప్రసిద్ధి చెందింది. మనపూర్వకులు అనేక వస్తువులను ఎగుమతిచేసేవారు ఈ దిక్కులో భారతీయులకు ఆదరణ ఎక్కువగా పుంటున్నది. ఇటీవల ఈపరిశ్రమలో నాణ్యత ఎక్కువ అయింది. ఈ సంవత్సరం ఎగుమతివ్యాపారం పెరిగింది. ఒక్కసంవత్సరంలో ఎగుమతులు 20% పెరిగినట్టు ఇది ఒక్కటే, ముడిసరుకుల ఎగుమతికంటే తయారైన వస్తువులను ఎగుమతి చేస్తే లాభము 25% ఎక్కువగా వుంటుంది.

ఇక్కడ వర్తకులు చాలా ఉత్సాహంతులు. అందువలన 1964 లో ఈ ప్రాంతమునుండి మరో 5 కోట్లు సరకు ఎగుమతి అయ్యేట్లు మార్గదర్శనం అవుతున్నాము."

ప్రభుత్వవాణిజ్యసంస్థ గూర్చి డాక్టరు షణ్ముగస్వామి మొదలియార్ మాట్లాడుతూ గూర్చి వస్తూంచి ప్రభుత్వవాణిజ్యసంస్థ వ్యాపారంగానికి ప్రతిపాదిస్తగాదని శ్రీ షా అన్నారు.

కేంద్రతోళ్ళ పరిశోధనా సంస్థను సమర్థంగా నిర్వహిస్తున్నందుకుగాను శ్రీ నాయుడమ్మను, తదితరులనిబ్బందిని మంత్రి అభినందించి తోళ్ళపరిశ్రమ అభివృద్ధికి సర్వవిధాలా సహాయం చేయగలమని హామీ ఇచ్చారు.

స్వాగతోపన్యాసములో శ్రీ తోళ్ల ప్రదర్శనము సంఘం అధ్యక్షుడు శ్రీ ఎ. నాగప్పఇలా అన్నారు "మీ కంటరికి ప్రదర్శనమును ప్రారంభించుటకు ప్రత్యేకముగా వచ్చిన అంతర్జాతీయ వ్యాపారమంత్రి శ్రీ మనూభాయిషాకు స్వాగతము. శ్రీ మనూభాయిషా మంత్రిత్వమునకు పుష్టిని, శక్తిని కల్పించి కార్యాలయ తంతును తగ్గించారు. వారి కృషి ఫలితముగా ఎగుమతులు పైచూపులో పున్నాయి. గోష్ఠిని, చర్చా కార్యక్రమమును ప్రారంభించుటకు డాక్టర్ షణ్ముగస్వామి మొదలియార్ ఆగ్రహించడము చాలా సంతోషము. వారి దూరదృష్టి ఫలితము ఇక్కడ పదేళ్లలో సాంకేతిక విశ్వవిద్యాలయం ఏర్పడింది. అదర్శప్రాయమైన ప్రతిభ, నిజాయితీ, స్వతంత్ర ఆలోచన ఊహ, ధైర్యము గలవారు, ఆయన అటువంటి మహాపురుషుడు కేంద్రతోళ్ల పరిశోధనాసంస్థ కార్యనిర్వాహక మండలి అధ్యక్షుడుగా వుండటము అదృష్టం. వారి ఆదరణ, అజమాయిషీ క్రింద ఈసంస్థ జాతీయ పరిశోధనా సంస్థలో ముందంజగా వుంది.

ఇక పరిశ్రమల మంత్రి శ్రీనెంకట్రామన్, వారు మంచి కొత్తవారుగాదు. మద్రాసు రాష్ట్రంలో పరిశ్రమల అభివృద్ధికి వారు చేసినసేవ అమూల్యమైనది.

తోళ్ల ప్రదర్శనము, గోష్ఠి ప్రారంభోత్సవము సందర్భమున మనషిక్కడ సమావేశమైనాము. పరిశ్రమలోనివారు ఒండొరులు కలుసుకొనుటకు తోళ్లపరిశ్రమలో ఇటీవల జరిగిన పురోగతిని ప్రజలకు వివరము చేయుటకుగాను ఈ ప్రదర్శనము ఏర్పాటు చేయబడింది. ఇందువలన విదేశీయులకు పరిశ్రమకొని వారిని కలుసుకొనుటకుకూడా అవకాశము కల్పించగలదు. ఇది కేవలం మామూలు ప్రదర్శనముగాదు. "పెమెటు కుయిల్" రికార్డు అంతర్జాతీయ సంతల ప్రమాణాలో ఏర్పాటు చేయబడింది. పరిశ్రమలవారిగా ప్రత్యేక సంతల ప్రయోజనమును పారిశ్రామికంగా అభివృద్ధి అయిన దేశాలు గుర్తించాయి. తూర్పు యూరప్ దేశాలకు లాటుమీదకొనే కార్యక్రమం వుంది. అటువంటి వారికి నిర్మలమైన ఆకర్షణ కలుగుతుందని ఆశిస్తున్నాం. సంతల నిర్వహణలో మనముకూడా భావాలను మార్చుకోవాలి. ఎగుమతి వ్యాపారాభివృద్ధిమంత్రి, వస్తువుల సంపాదనలు, ఎగుమతి వ్యాపార పరిశ్రమలు స్వయంగా సంతలను నిర్వహించాలి.

ఈ సంతను ఏర్పాటు చేసేవిషయంలో పరిశ్రమనుండి సంపూర్ణ సహకారము లభించింది. ఈ సంతను సమగ్రమైనదిగా చేయుటకు శాయశక్తుల కృషి చేశాము. ఇకముందు సంవత్సరాల్లో ఇంకా బాగా నిర్వహించుటకు కృషిచేస్తాం. ఈ ప్రదర్శనము జయప్రదమైనదంటే అందుకు ప్రదర్శన సంఘం కృషి అభినందనీయమైనదిగాదు.

ఇది తోళ్లవారం, జనరల్ టానేజ్ గోష్ఠి ద్వారా తోళ్ల పటుసుచేసేవారు, సాంకేతిక నిపుణులు ఒకచోట చేరడముజరిగింది. భారత దేశంలో గూడా తోళ్ల పరిశ్రమలో శాస్త్రీయ పద్ధతులను అనుసరించడము ప్రారంభమైంది. పరిశోధన జరిపినతమాత్రాన చాలదు. పరిశోధన ఫలితాలను అనుసరించి జరుపుటకుగాను సిబ్బందికి సాంకేతిక శిక్షణ ఇవ్వాల్సివుంది. సాంకేతిక సిబ్బంది అవసరాలను అంచనావేయడానికి గోష్ఠి ఏర్పాటుయింది. ఈ సందర్భము కేంద్ర తోళ్ల పరిశోధనా సంస్థ కృషిని చేసిన ప్రత్యేకముగా పేర్కొని కృతజ్ఞత తెలుపవలసిన అవసరం వుంది.

కేంద్ర పరిశోధనా సంస్థ చేస్తున్న ఉపయుక్తమైన సేవను గమనించి ప్రతిసంవత్సరము పరిశోధకు ఒక ఉపకార వేతనము ఇస్తున్నాను. ఇంకా శీఘ్రమైనంతవరకు ఎక్కువగా చేయాలని ఆలోచనవుంది. విదేశాలకు వెళ్లి నప్పుడు ఆ ఫెస్టివల్, టూరిస్టులోని తోళ్ల ప్రదర్శనాలను చూడటము తటస్థించింది. అక్కడ అపూర్వమైన తోళ్లను, తోళ్ల వస్తువులను భద్రపరుచేశారు. మన దేశములోగూడా అట్లాంటి ప్రదర్శనశాల అవసరం అని తోచింది. ఎక్కడ ఏర్పాటు చేయాలి, ఎంత విస్తారము ఇవ్వాలి అనే అలోచన మనస్సులో మెదలుతూనేవుంది. తోళ్ల పరిశ్రమకు కేంద్రమైనా వుంటున్న మద్రాస్ ఇందుకు అనువైన స్థలంగా కనిపించింది. ప్రదర్శనశాలను కేంద్ర పరిశోధనాసంస్థ ఆవరణలో ఏర్పాటుచేస్తే బాగుంటుందని డైరెక్టరుకు సూచించాను. డైరెక్టరు శ్రీ నాయుడమ్మగారి ఉత్సాహం మన కందరికీ తెలిసిందే. వారు వెంటనే పూనుకొని చర్యకు ఉపక్రమించారు. ప్రదర్శనశాల ఏర్పాటు చేయుటకు పరిశోధనాసంస్థ సన్నాహాలో పున్నదని తెలుపుటకు సంతోషిస్తున్నాను. ఈ అవకాశము తీసుకొని మ్యూజియం ఏర్పాటు చేసినమిత్తము కేంద్ర తోళ్ళ పరిశోధనా సంస్థకు ఒక అర్థ పరిమాణరూపాయలు విరాళము ప్రకటిస్తున్నాను. ఈ మొత్తమును 'నాగప్పన్ ఫౌండేషన్' నుండి ఇవ్వబడుతుంది. నిధ్య, పరిశోధనల అభివృద్ధికోసము, పారిశ్రామికవాడల స్థాపనకుగాను ఈ ఫౌండేషన్‌ను స్థాపించాను.

విదేశాలకు ముద్రాస్‌లో తోళ్ల వ్యాపార కేంద్రము (ఎక్స్‌పోర్టు)కు భవనము ఏర్పరచాలని అలోచనవుంది. అందుకు కేంద్రము, రాష్ట్ర ప్రభుత్వాలు, కార్పొరేషన్ సహకారము అభించగలదని ఆశిస్తున్నాను. పల్లాంటి ప్రదర్శనము ప్రతిసారీ జరుగుతూ నాటికి వృద్ధిఅయి విదేశీయులను ఆకర్షించి పరిశ్రమాభివృద్ధికి తోడ్పడి ఎగుమతులు ఎక్కువ కాగలదని ఆశిస్తున్నాను."

తరువాత శ్రీ యస్. ఎస్. నుణి రాష్ట్ర పతి డా. రాధాకృష్ణ, ఉపరాష్ట్రపతి డా. జాకీర్ హుస్సేన్: కేంద్ర విద్యామంత్రి శ్రీ చాగ్లా, సెనేటరు, మద్రాస్, ఆంధ్రప్రదేశ్ గవర్నరు, ఇతర దేశాలవారు పంపిన సందేశాలను చదివారు.

ప్రదర్శన నిర్వాహకసంఘం ఉపాధ్యక్షుడు శ్రీ పి. శ్రీనివాసన్ ప్రదర్శనముగూర్చిన నివేదికను సమర్పించి, ప్రదర్శనం ఏర్పాటును సూచించినందుకు డా. నాయుడమ్మకు అభినందించారు.

"ఫ్రాన్సు, జర్మనీ, తదితరదేశాలలో తోళ్ల ప్రదర్శనములను చూచిన వారికి అల్లాంటి ప్రదర్శనము ఇక్కడ జరుగుతుందా అనిపిస్తుంది. పరిశ్రమకు సంబంధించిన వారందరూ కలిసి ప్రదర్శనము లేదా సంతను ఏర్పాటు చేయవచ్చని శ్రీ నాయుడమ్మ సూచించారు. అంతా ముందుకువచ్చి ఈ ప్రదర్శనమును ఏర్పాటుచేశాం.

ప్రదర్శనములో ఎర్ర చంద్రాకారమున 62 శాలలు, మధ్యలో పెద్ద పారిశ్రామిక సంస్థలకుచెందిన పది విభాగాలు వున్నాయి. తోళ్ల పరిశ్రమతో సంబంధపున్నవారు అనేక మంది ప్రదర్శనములో పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వము రాష్ట్రప్రభుత్వము ఆసక్తి చూపించి సర్వసౌకర్యాలు కల్పించారు. ఇది ఉపకరముగా మారవచ్చు.

పరిపక్వ పరిణామం కుదుర్చుకోవడానికి ఇట్లాంటి సంతలు ఉపకరిస్తాయి. కరాచీనుండిగూడా ప్రదర్శనములు. సంతల నిర్వహణలో మనముకూడా భావాలను మార్చుకోవాలి. ఎగుమతి వ్యాపారాభివృద్ధిమంత్రి, వస్తువుల సంపాదనలు, ఎగుమతి వ్యాపార పరిశ్రమలు స్వయంగా సంతలను నిర్వహించాలి.

ఈ సంతను ఏర్పాటు చేసేవిషయంలో పరిశ్రమనుండి సంపూర్ణ సహకారము లభించింది. ఈ సంతను సమగ్రమైనదిగా చేయుటకు శాయశక్తుల కృషి చేశాము. ఇకముందు సంవత్సరాల్లో ఇంకా బాగా నిర్వహించుటకు కృషిచేస్తాం. ఈ ప్రదర్శనము జయప్రదమైనదంటే అందుకు ప్రదర్శన సంఘం కృషి అభినందనీయమైనదిగాదు.

"విదేశాలలోని తోళ్ల పరిశ్రమకు ముడిసరుకు ఇబ్బంది కలిగించడము మా అభిమతముగాదు. అయినా తయారు అయిన పదునుచేసినతోళ్ళను, తోలుదుస్తులను ఎగుమతి చేయుటకు శ్రద్ధవహిస్తాం. సమ్మతులను 42 కోట్ల రూపాయలతో పదునుచేసిన చర్మాలు, తోళ్ల ఎగుమతి 4½ కోటు మాత్రం వుంది. ఇది సిగ్గుపడవలసినవిషయం" అని శ్రీ మనూభాయిషా అన్నారు.

శ్రీ షా ఇంకా ఇలా చెప్పారు: "ఇట్లాంటి ప్రదర్శనము ఏటా జరుగుతుందని ఆశిస్తున్నాను. మనదేశము విదేశవ్యాపారానికి ప్రసిద్ధి చెందింది. మనపూర్వకులు అనేక వస్తువులను ఎగుమతిచేసేవారు ఈ దిక్కులో భారతీయులకు ఆదరణ ఎక్కువగా పుంటున్నది. ఇటీవల ఈపరిశ్రమలో నాణ్యత ఎక్కువ అయింది. ఈ సంవత్సరం ఎగుమతివ్యాపారం పెరిగింది. ఒక్కసంవత్సరంలో ఎగుమతులు 20% పెరిగినట్టు పరిశ్రమ ఇది ఒక్కటే, ముడిసరుకుల ఎగుమతికంటే తయారైన వస్తువులను ఎగుమతి చేస్తే లాభము 25% ఎక్కువగా వుంటుంది.

ఇక్కడ వర్తకులు చాలా ఉత్సాహంతులు. అందువలన 1964 లో ఈ ప్రాంతమునుండి మరో 5 కోట్లు సరకు ఎగుమతి అయ్యేట్లు మార్గదర్శనం అవుతున్నాము."

ప్రభుత్వవాణిజ్యసంస్థ గూర్చి డాక్టరు షణ్ముగస్వామి మొదలియార్ విమర్శగూర్చి వస్తూంచి ప్రభుత్వవాణిజ్యసంస్థ వ్యాపారంగానికి ప్రతిపాదిస్తగాదని శ్రీ షా అన్నారు.

కేంద్రతోళ్ల పరిశోధనా సంస్థను సమర్థంగా నిర్వహిస్తున్నందుకుగాను శ్రీ నాయుడమ్మను, తదితరనిబ్బందిని మంత్రి అభినందించి తోళ్ల పరిశ్రమ అభివృద్ధికి సర్వవిధాలా సహాయం చేయగలమని హామీ ఇచ్చారు.

స్వాగతోపన్యాసములో శ్రీ తోళ్ల ప్రదర్శనము సంఘం అధ్యక్షుడు శ్రీ ఎ. నాగప్పఇలా అన్నారు "మీ కంటరికి ప్రదర్శనమును ప్రారంభించుటకు ప్రత్యేకముగా వచ్చిన అంతర్జాతీయ వ్యాపారమంత్రి శ్రీ మనూభాయిషాకు స్వాగతము. శ్రీ మనూభాయిషా మంత్రిత్వమునకు పుష్టిని, శక్తిని కల్పించి కార్యాలయ తంతును తగ్గించారు. వారి కృషి ఫలితముగా ఎగుమతులు పైచూపులో పున్నాయి. గోష్ఠిని, చర్చా కార్యక్రమమును ప్రారంభించుటకు డాక్టర్ షణ్ముగస్వామి మొదలియార్ ఆగ్రహించడము చాలా సంతోషము. వారి దూరదృష్టి ఫలితము ఇక్కడ పదేళ్లలో సాంకేతిక విశ్వవిద్యాలయం ఏర్పడింది. అదర్శప్రాయమైన ప్రతిభ, నిజాయితీ, స్వతంత్ర ఆలోచన ఊహ, ధైర్యము గలవారు, ఆయన అటువంటి మహాపురుషుడు కేంద్రతోళ్ల పరిశోధనాసంస్థ కార్యనిర్వాహక మండలి అధ్యక్షుడుగా వుండటము అదృష్టం. వారి ఆదరణ, అజమాయిషీ క్రింద ఈసంస్థ జాతీయ పరిశోధనా సంస్థలో ముందంజగా వుంది.

ఇక పరిశ్రమల మంత్రి శ్రీనెంకట్రామన్, వారు మంచి కొత్తవారుగాదు. మద్రాసు రాష్ట్రంలో పరిశ్రమల అభివృద్ధికి వారు చేసినసేవ అమూల్యమైనది.

తోళ్ల ప్రదర్శనము, గోష్ఠి ప్రారంభోత్సవము సందర్భమున మనషిక్కడ సమావేశమైనాము. పరిశ్రమలోనివారు ఒండొరులు కలుసుకొనుటకు తోళ్లపరిశ్రమలో ఇటీవల జరిగిన పురోగతిని ప్రజలకు వివరము చేయుటకుగాను ఈ ప్రదర్శనము ఏర్పాటు చేయబడింది. ఇందువలన విదేశీయులకు పరిశ్రమకొని వారిని కలుసుకొనుటకుకూడా అవకాశము కల్పించగలదు. ఇది కేవలం మామూలు ప్రదర్శనముగాదు. "పెమెటు కుయిల్" రికార్డు అంతర్జాతీయ సంతల ప్రమాణాలో ఏర్పాటు చేయబడింది. పరిశ్రమలవారిగా ప్రత్యేక సంతల ప్రయోజనమును పారిశ్రామికంగా అభివృద్ధి అయిన దేశాలు గుర్తించాయి. తూర్పు యూరప్ దేశాలకు లాటుమీదకొనే కార్యక్రమం వుంది. అటువంటి వారికి నిర్మలమైన ఆకర్షణ కలుగుతుందని ఆశిస్తున్నాం. సంతల నిర్వహణలో మనముకూడా భావాలను మార్చుకోవాలి. ఎగుమతి వ్యాపారాభివృద్ధిమంత్రి, వస్తువుల సంపాదనలు, ఎగుమతి వ్యాపార పరిశ్రమలు స్వయంగా సంతలను నిర్వహించాలి.

ఈ సంతను ఏర్పాటు చేసేవిషయంలో పరిశ్రమనుండి సంపూర్ణ సహకారము లభించింది. ఈ సంతను సమగ్రమైనదిగా చేయుటకు శాయశక్తుల కృషి చేశాము. ఇకముందు సంవత్సరాల్లో ఇంకా బాగా నిర్వహించుటకు కృషిచేస్తాం. ఈ ప్రదర్శనము జయప్రదమైనదంటే అందుకు ప్రదర్శన సంఘం కృషి అభినందనీయమైనదిగాదు.

"విదేశాలలోని తోళ్ల పరిశ్రమకు ముడిసరుకు ఇబ్బంది కలిగించడము మా అభిమతముగాదు. అయినా తయారు అయిన పదునుచేసినతోళ్ళను, తోలుదుస్తులను ఎగుమతి చేయుటకు శ్రద్ధవహిస్తాం. సమ్మతులను 42 కోట్ల రూపాయలతో పదునుచేసిన చర్మాలు, తోళ్ల ఎగుమతి 4½ కోటు మాత్రం వుంది. ఇది సిగ్గుపడవలసినవిషయం" అని శ్రీ మనూభాయిషా అన్నారు.

శ్రీ షా ఇంకా ఇలా చెప్పారు: "ఇట్లాంటి ప్రదర్శనము ఏటా జరుగుతుందని ఆశిస్తున్నాను. మనదేశము విదేశవ్యాపారానికి ప్రసిద్ధి చెందింది. మనపూర్వకులు అనేక వస్తువులను ఎగుమతిచేసేవారు ఈ దిక్కులో భారతీయులకు ఆదరణ ఎక్కువగా పుంటున్నది. ఇటీవల ఈపరిశ్రమలో నాణ్యత ఎక్కువ అయింది. ఈ సంవత్సరం ఎగుమతివ్యాపారం పెరిగింది. ఒక్కసంవత్సరంలో ఎగుమతులు 20% పెరిగినట్టు పరిశ్రమ ఇది ఒక్కటే, ముడిసరుకుల ఎగుమతికంటే తయారైన వస్తువులను ఎగుమతి చేస్తే లాభము 25% ఎక్కువగా వుంటుంది.

ఇక్కడ వర్తకులు చాలా ఉత్సాహంతులు. అందువలన 1964 లో ఈ ప్రాంతమునుండి మరో 5 కోట్లు సరకు ఎగుమతి అయ్యేట్లు మార్గదర్శనం అవుతున్నాము."

ప్రభుత్వవాణిజ్యసంస్థ గూర్చి డాక్టరు షణ్ముగస్వామి మొదలియార్ విమర్శగూర్చి వస్తూంచి ప్రభుత్వవాణిజ్యసంస్థ వ్యాపారంగానికి ప్రతిపాదిస్తగాదని శ్రీ షా అన్నారు.

కేంద్రతోళ్ల పరిశోధనా సంస్థను సమర్థంగా నిర్వహిస్తున్నందుకుగాను శ్రీ నాయుడమ్మను, తదితరనిబ్బందిని మంత్రి అభినందించి తోళ్ల పరిశ్రమ అభివృద్ధికి సర్వవిధాలా సహాయం చేయగలమని హామీ ఇచ్చారు.

స్వాగతోపన్యాసములో శ్రీ తోళ్ల ప్రదర్శనము సంఘం అధ్యక్షుడు శ్రీ ఎ. నాగప్పఇలా అన్నారు "మీ కంటరికి ప్రదర్శనమును ప్రారంభించుటకు ప్రత్యేకముగా వచ్చిన అంతర్జాతీయ వ్యాపారమంత్రి శ్రీ మనూభాయిషాకు స్వాగతము. శ్రీ మనూభాయిషా మంత్రిత్వమునకు పుష్టిని, శక్తిని కల్పించి కార్యాలయ తంతును తగ్గించారు. వారి కృషి ఫలితముగా ఎగుమతులు పైచూపులో పున్నాయి. గోష్ఠిని, చర్చా కార్యక్రమమును ప్రారంభించుటకు డాక్టర్ షణ్ముగస్వామి మొదలియార్ ఆగ్రహించడము చాలా సంతోషము. వారి దూరదృష్టి ఫలితము ఇక్కడ పదేళ్లలో సాంకేతిక విశ్వవిద్యాలయం ఏర్పడింది. అదర్శప్రాయమైన ప్రతిభ, నిజాయితీ, స్వతంత్ర ఆలోచన ఊహ, ధైర్యము గలవారు, ఆయన అటువంటి మహాపురుషుడు కేంద్రతోళ్ల పరిశోధనాసంస్థ కార్యనిర్వాహక మండలి అధ్యక్షుడుగా వుండటము అదృష్టం. వారి ఆదరణ, అజమాయిషీ క్రింద ఈసంస్థ జాతీయ పరిశోధనా సంస్థలో ముందంజగా వుంది.

ఇక పరిశ్రమల మంత్రి శ్రీనెంకట్రామన్, వారు మంచి కొత్తవారుగాదు. మద్రాసు రాష్ట్రంలో పరిశ్రమల అభివృద్ధికి వారు చేసినసేవ అమూల్యమైనది.

తోళ్ల ప్రదర్శనము, గోష్ఠి ప్రారంభోత్సవము సందర్భమున మనషిక్కడ సమావేశమైనాము. పరిశ్రమలోనివారు ఒండొరులు కలుసుకొనుటకు తోళ్లపరిశ్రమలో ఇటీవల జరిగిన పురోగతిని ప్రజలకు వివరము చేయుటకుగాను ఈ ప్రదర్శనము ఏర్పాటు చేయబడింది. ఇందువలన విదేశీయులకు పరిశ్రమకొని వారిని కలుసుకొనుటకుకూడా అవకాశము కల్పించగలదు. ఇది కేవలం మామూలు ప్రదర్శనముగాదు. "పెమెటు కుయిల్" రికార్డు అంతర్జాతీయ సంతల ప్రమాణాలో ఏర్పాటు చేయబడింది. పరిశ్రమలవారిగా ప్రత్యేక సంతల ప్రయోజనమును పారిశ్రామికంగా అభివృద్ధి అయిన దేశాలు గుర్తించాయి. తూర్పు యూరప్ దేశాలకు లాటుమీదకొనే కార్యక్రమం వుంది. అటువంటి వారికి నిర్మలమైన ఆకర్షణ కలుగుతుందని ఆశిస్తున్నాం. సంతల నిర్వహణలో మనముకూడా భావాలను మార్చుకోవాలి. ఎగుమతి వ్యాపారాభివృద్ధిమంత్రి, వస్తువుల సంపాదనలు, ఎగుమతి వ్యాపార పరిశ్రమలు స్వయంగా సంతలను నిర్వహించాలి.

ఈ సంతను ఏర్పాటు చేసేవిషయంలో పరిశ్రమనుండి సంపూర్ణ సహకారము లభించింది. ఈ సంతను సమగ్రమైనదిగా చేయుటకు శాయశక్తుల కృషి చేశాము. ఇకముందు సంవత్సరాల్లో ఇంకా బాగా ని

సోషలిజం సాధనకోసం సామ్యవాదుల ఐకమత్యం

కామరాజ్‌తో జయప్రకాశ్ చర్చలు: పి. ఎస్. పి. వైఖరి

న్యూఢిల్లీ, జనవరి 25: దేశాన్ని సోషలిజంకు అభిముఖంగా త్వరితగతిని నడిపించుకుపోవడానికి అనుకూలంగా సోషలిస్టు శక్తుల సమైక్యతకు సంబంధించిన సమస్యలపై నేడు సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్, కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్ చర్చించారు.

ఉదయపూర్ నుంచి శ్రీ జయప్రకాశ్ నేటి మధ్యాహ్నం ఇచ్చటకుచేరుకున్నారు. ఆ తర్వాత శ్రీ కామరాజ్‌తో 45 నిమిషాలసేపు మంతనాలు జరిపారు. ఈ సందర్భంలో వీరు సామ్యవాదుల ఐక్యతకు సంబంధించిన సమస్యలను గూర్చే గాక, దేశరాజకీయ పరిస్థితి గురించి, కలకత్తా అల్లరులను గురించి, తూర్పుపాకిస్తాన్ అల్లరులనుగురించి చర్చించినట్లు తెలుస్తున్నది.

శ్రీ నారాయణ్‌తో తాను జరిపిన మంతనాలను గూర్చి ఏమీ చెప్పడానికి కాంగ్రెస్ అధ్యక్షుడు తిరస్కరించారు.

శ్రీ నారాయణ్ మాత్రం "దేశంలో సోషలిస్టుల ఐక్యత పాత్రపుపేరిట చాలా మంతనాలు పాకిస్తాను" అన్నారు.

శ్రీ కామరాజ్‌తో ఇంకా మంతనాలు సాగిస్తారా అని అడగ్గా "కామరాజ్ నాకు పాత స్నేహితులు. ఎప్పుడూ స్నేహితులే. అయినప్పుడు చూడ్డానికి ప్రయత్నిస్తాను" అని గూడా శ్రీ జయప్రకాశ్ అన్నారు.

శ్రీ కామరాజ్‌తో జరిపిన మంతనాల సందర్భంలో శ్రీ జయప్రకాశ్ నారాయణ్ అయినకు కొన్ని సూచనలుచేసినట్టు; దేశంలో ప్రజాస్వామ్యాన్ని, సోషలిజంను కోరుతున్న అన్ని పక్షాలవారితోను, బృందాలవారితోను మంతనాలు జరపడం అవసరం అని, కాంగ్రెస్ కార్యవర్గం ఈ విషయం ప్రతిపాదనను గురించి పాకల్యంగా చర్చించి వివరాలను నిర్ణయం చేసుకున్న తర్వాతనే ఇతర సోషలిస్టుపార్టీల, బృందాల ప్రతినిధులతో మంతనాలు జరగడం మంచిదని ఆయన అన్నారని తెలుస్తున్నది.

ఇప్పుడు ఈ మంతనాలు జరిగినమేరకు ఈ వ్యవహారంపై కాంగ్రెస్ కార్యవర్గం తన ఫిబ్రవరి సమావేశంలో ఈ వ్యవహారాన్నిగూర్చి పాకల్యంగా చర్చించగలదని పరిశీలకులు భావిస్తున్నారు.

శ్రీ జయప్రకాశ్ నారాయణ్ ఫిబ్రవరి 4 న తిరిగి ఢిల్లీకి వస్తారు. అప్పుడు తిరిగి ఆయన శ్రీ కామరాజ్‌తో ఈ విషయమై చర్చించగలరని భావించబడుతున్నది.

శ్రీ కామరాజ్‌తో మంతనాలు ముగించిన తర్వాత అనంతరం శ్రీ జయప్రకాశ్ నారాయణ్ పి. ఎస్. పి. నాయకులు శ్రీ ఎస్. ఎం. జోషి, శ్రీ సురేంద్రనాథ్ ద్వివేదిలతోగూడా మంతనాలు జరిపారు. ఈ సందర్భంలోగూడా ఇతర సమస్యలతోపాటు సోషలిస్టు సమైక్య ప్రతిపాదనపై చర్చలు జరిగినట్లు తెలుస్తున్నది.

తమ పార్టీ భోపాల్ తీర్మానాన్ని వదిలిపెట్టదని, కాంగ్రెస్‌ను ప్రతిఘటిస్తుందని, బాటిక్ ఈ ప్రతిపాదనకు అనుకూలంగా వ్యవహరించడం పాత్రంకాదనివారు శ్రీ జయప్రకాశ్‌కు చెప్పినట్లు భువనేశ్వర్‌లో కాంగ్రెస్ విధానాలలో పెద్దమార్పు వచ్చినట్టు, తనకు అనిపించడంలేదనిగూడా ఆయన అన్నట్లు తెలుస్తున్నది.

ఆ తర్వాత శ్రీ ద్వివేది పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ, "ఇప్పుడు కాంగ్రెస్‌తో మేము కలియడం అన్నమాటేలేదు. ప్రస్తుతం కాంగ్రెస్‌లోనే లుకలుకలు వున్నాయి. వాటికి ఇప్పుడు సోషలిజంకంటే, శ్రీ నెహ్రూకు వారసుణ్ణి వెదుక్కోవడం ప్రధానమైనట్లు అయిపోయింది" అన్నారు.

ఏమైనా ప్రస్తుతపు కాంగ్రెస్వాదాన్ని ఆక్రమించుకోవడానికి సోషలిస్టులు ఐక్యత అవసరమని మేము భావిస్తున్నాము అనిగూడా అన్నారు.

అయితే ఈ పి. ఎస్. పి. లో కొందరు కాంగ్రెస్‌తో సాన్నిహిత్యం అనగా అనే వాళ్లు వున్నారు. వీరు దరాపు శ్రీ మెహతా ఆదుయాయులు. ప్రజాతంత్ర సంఘంలో ఆయన పీఠికను బంపరిచిన వాళ్లు, కాంగ్రెస్‌తో సమన్వయ సాహిత్యం ఏర్పాటు చేసుకుంటూ దేశంయొక్క అభివృద్ధిని ప్రజాతంత్రను సోషలిస్టు మార్గాలలో పెట్టడంగాక ఎక్కువగా సాధ్యం అవుతుందని వీరి నమ్మకం.

శ్రీ అశోకమెహతా సమయంలో పి. ఎస్. పి. ఎలా ఒక పక్షాన్ని తోసి తర్వాతగాని, వీరు తమకు ఇది సమిటోతో సిద్ధాన్తంగా ప్రజాస్వామ్యం పోవచ్చునని తెలుస్తున్నది.



రిపబ్లిక్ దినోత్సవ సందర్భంగా న్యూఢిల్లీలో ఏర్పాటైన పేదరికపు దృశ్యం.

జాంజిబార్ మీద చెయ్యివేస్తే జాగ్రత్త

బ్రిటన్‌కు రష్యా హెచ్చరిక: తూర్పు ఆఫ్రికాలో శాంతి

లండన్, జనవరి 27: జాంజిబార్ కొత్తప్రభుత్వంపై ఎటువంటి 'బలాత్కారపు పనులు' జరిగినా ఊరుకోనేదిలేదని సోవియట్ యూనియన్ బ్రిటన్‌ను హెచ్చరించింది.

కెన్యా, ఉగాండా, టాంగనీకాలలో బ్రిటిష్ సైనికులు ప్రవేశించడంవల్ల సైనిక తిరుగుబాట్లు అణిచివేయబడినాయి.

బ్రిటన్ ప్రధాని సర్ అలెక్ డగ్లస్‌హోమ్ ఒక టెలివిజన్ గోష్ఠిలో తూర్పు ఆఫ్రికాలో చిక్కులను కమ్యూనిస్టులు పురికొల్పినట్టు విమర్శించినట్టు వార్తలు వచ్చినవి.

జాంజిబార్ విషయమై సోవియట్ విదేశాంగమంత్రిత్వశాఖ చేసిన హెచ్చరిక ప్రకటనలో ఇంకా ఇట్లన్నారు. జాంజిబార్ ప్రాంతంలో బ్రిటిష్ సేనలు పరాలాసిలయత్నమైనట్లయితే, తీరంలో దిగటానికి ఒకబృందం సిద్ధంగావున్నదని వార్తలు తెలుపుతున్నాయి. స్వతంత్రమైన ఒక ఆఫ్రికన్ ప్రభుత్వంపైకి అక్కడవున్న కొద్దిమంది బ్రిటిషర్ల "క్లేమం కాపాడే" పేరుతో పాయుధ 'దురాక్రమణ'కు సన్నాహం జరుగుతోందన్న మాట. కెన్యా ప్రధాని పాయింలో పొందిన ప్రత్యేకతా ప్రయోజనాలను విడనాడనొల్లనివారు జాంజిబార్ కొత్తప్రభుత్వంపై ఎటువంటి బలాత్కారపు పనులుజరిపినా అపాయకరమైన పర్యవసానాలు కలుగుతాయని గ్రహించవలసి వుంటుంది.

కెన్యా, ఉగాండా, టాంగనీకాలలో బ్రిటిష్ సేనలు, తిరుగుబాటుచేసిన సుమారు 2000 ఆఫ్రికన్ సైనికులను నిరాయుధం చేసాయని తెలిసింది. కెన్యాలోని లాబెట్ బారకాసులో 500 మంది సైనికులు నిర్బంధంలోవున్నారు.

టాంగనీకా రాజధాని దారెస్సలామ్‌లో రెండుజట్టులుగా ఏర్పడిన రెండుడజన్లమంది విద్యార్థులు సంతాపాంతా జాంజిబారులకు చేరారనీ, లేదా అట్టి కోడిదారని తెలిసింది.

కెన్యాకూ, ఉగాండాకూ ఇంకా బ్రిటిష్ సేనలు చేరుతూనే వున్నాయి.

ఈ మూడు దేశాలలోనూ పరిస్థితి ఇప్పుడు శాంతంగావుంది. ఉగాండా ప్రభుత్వం అన్ని వార్తలపైనా 'సెన్సారు' నిర్బంధం విధించింది. టాంగనీకా ప్రభుత్వం కాళ్ళికి పరిమాల వాయకుల్నందర్నీ అరెస్టు చేస్తున్నది. ఉన్న సేనను రద్దుచేసి, కొత్తసేనను ఏర్పాటుచేయాలనికూడా నిశ్చయించింది. కెన్యాలోనూ, ఉగాండాలోనూ ఒక్కొక్కటి రెండు మూడు వందల మందిని పరిక్షించి, తిరుగుబాటుకు ఏమి చర్య అయినాలో నిర్ణయిస్తారని సైన్యాధికారి ఒకరు అన్నారు.

టాంగనీకా అధ్యక్షుడు జూలియస్ నైరేరే కెన్యా ప్రధాని జోమో కెన్యాట్టా, ఉగాండా ప్రధాని మిల్టన్ ఒబోటే, నిశాహం చెందినవిగా పరిస్థితి అక్కడుండేలా రేడియోల ద్వారా ప్రజలకు తెలియజేశారు.

అవిధేయతను సహించబోమని సైన్యాన్ని ప్రభుత్వమూ సహించి పూరుకోదనీ, అటువంటి సైన్యం ప్రజాస్వామ్యం కాజాలదనీ, అది దేశానికి ప్రమాదకరి శ్రీ నైరేరే అన్నారు. ఈ ఉద్దేశంతోనే తాము ఇప్పటికేసేనను రద్దుచేసి, తిరుగుబాటుకు పెద్దరికం వహించిన వారిని తీవ్రంగా శిక్షించబోవటానికి, విశ్వాసపరులు, దేశభక్తులు అయిన వారితో వేరొకసేనను ఏర్పాటు చేయటానికి నిశ్చయించామన్నారు.

అవిధేయతను సహించ

అవిధేయతనూ, వినాశన కృత్యాలనూ కఠినంగా అణచివేస్తామనీ, తిరుగుబాటు చేసిన సైనికుల ముఖం కూడా తాము చూడరనీ శ్రీ కెన్యాట్టా అన్నారు. ప్రజలు నిశ్చింతచెందవలసిన అవసరంలేదనీ, తీవ్రచర్యలు తీసుకోవలసిన అవసరం కలిగినచో తమ నమ్మకమనీ, వీరిపై నమ్మకముంచి ప్రజలూ, సేవా, పోలీసుపార్టీ యువజన విభాగం, పార్లమెంటు సభ్యులు అంతా అవిధేయతా, వినాశన కృత్యాల విషయంలోనే కాక వదంతుల వ్యాప్తి విషయంలో కూడా జాగరూకులై అనవసర భయభ్రాంతులు ఏర్పడకుండా చూడాలనీ ఆయన కోరారు.

10 సంవత్సరాలలో చంద్రమండల యాత్ర

అమెరికాలో సన్నాహాలు

కేప్‌కెనెడి, జనవరి 27: పది సంవత్సరాలలో చంద్రమండలంలోకి మనిషి పంపేందుకు వీలుగా వ్యోమనౌకలను ఆకాశంలోకి పంపించే పెద్ద రాకెట్లను గూర్చిన ప్రయోగాలను అమెరికా ఇప్పుడు ప్రారంభిస్తున్నది.

10 సంవత్సరాల తర్వాత ఇంకుకు ఉపయోగపడే బ్యూస్టర్ రాకెట్టులాలుకు సమూనాలను ఇప్పుడు పరీక్షిస్తున్నది.

ముందు ఈ బూస్టర్ల ద్వారా 5 టన్నుల ఇనుకను ఆకాశంలోకి పదులుతారు. ఇది గనుక జయప్రదం అయితే, రష్యావంటి దానికంటే ఎక్కువ బరువుగల పరికరాలను అంతరిక్షంలోకి అమెరికా పదిలినట్లు అవుతుంది.

చంద్ర మండలాన్ని చాయా చిత్రాలు తీసేందుకుగూడా పరికరాలను అంతరిక్షంలోకి పంపాలని అమెరికా ప్రయత్నిస్తున్నది. ఈ ప్రయోగం గురువారంనాడు జరుగుతుంది.

గెరిల్లా అల్లరి

లియోపాల్డ్‌విల్లే, జనవరి 27: కిలో రాష్ట్రంలో గెరిల్లాలు ఇదూపా అనే పట్టణాన్ని పట్టుకున్నట్టు తెలియవస్తున్నది.

ఇప్పుడు ఈ గెరిల్లాలు ఒక అమెరికన్ మిషనరీ-మిషనరీ సు చంపినట్లుగూడా తెలియవస్తున్నది.

ఈగెరిల్లాలో బెల్జియన్ ఇళ్లపైగూడా దాడులు చేస్తున్నారట.

కాశ్మీర్ సమస్యపై గురువారం మండలి చర్చ

ఐక్యరాజ్య సమితి, జనవరి 27: పాకిస్తాన్ అభ్యర్థనపై కాశ్మీర్ సమస్యను చర్చించడానికి భద్రతామండలి గురువారం మధ్యాహ్నం సమావేశమవుతుందని విశ్వసనీయ వర్గాల ద్వారా నేడు తెలిసింది.

శనివారం మండలి అధ్యక్షుడుగా వ్యవహరిస్తున్న బాలివియా ప్రతినిధి శ్రీ కాస్ట్రోరో జస్టినియానో మండలిలోని ఇతర సభ్యులతో నేడు తుది సమాలోచనలు జరిపి, లాంఛనప్రాయంగా తేదీ ప్రకటించవచ్చునని సమితిలోని పి. టి. ఐ. విలేఖరి తెలుపుతున్నారు.

మండలి సమావేశమైనప్పుడు మొదట పాకిస్తాన్ విదేశాంగమంత్రి శ్రీ జుల్ ఎ భుట్టో ప్రసంగిస్తారు. ఆ తరువాత సమావేశం, భారతదేశం తరఫున భారత విద్యామంత్రి శ్రీ ఎం. సి. చాగ్లా చేసేదాన్ని వినేందుకు బహుశా ఏకీభవించడానికి వాయిదా పడవచ్చు.

మండలి సమావేశాన్ని కోరుతూ: పాకిస్తాన్ చేసిన అభ్యర్థనపై భారతదేశం గత శుక్రవారం సాయంత్రం మండలి సభ్యులకు తన ప్రత్యుత్తరం అందజేసింది.

భారతదేశం వ్యతిరేకిస్తున్నప్పటికి ఈ సమావేశం జరుగనున్నదంటోంది, అమెరికా, పాశ్చాత్యరాజ్యాలు అనుసరిస్తున్న ద్వంద్వ విధానమే అందుకు ప్రధాన కారణం. ఈ ఆ రాజ్యాలు భారతదేశం వాదాన్ని సమర్థిస్తున్నట్లు, దానియందు సానుభూతి చూపుతున్నట్లు ప్రైవేట్‌గా అభిప్రాయం కలిగించినా, పైకిరీత్యా తమకు మిత్రదేశమైన పాకిస్తాన్‌ను వ్యతిరేకించడానికి ఇష్టపడటం లేదు.

భద్రతామండలి సమావేశం కావాలని కోరేముందు పాకిస్తాన్, బ్రిటన్ అమెరికాలను సంప్రదించిందనీ, మండలికి తాను వ్రాయదలచుకున్న లేఖ స్వరూపాన్ని ముందుగా వాటికి తెలియజేసిందనీ ఇప్పుడు విదితమైంది.

ఈ సమావేశం ఏట్లతమకు ఆసక్తిలేదనీ, కాని తాము దానిని వ్యతిరేకించ చేపనీ అమెరికా, పాశ్చాత్య రాజ్యాలు ఆదిలో చెబుతూ వచ్చాయి.

శ్రీ వి. కె. కృష్ణమీనన్ ఈ మారు కూడా రావచ్చునంటూ న్యూ ఢిల్లీ నుంచి వచ్చిన కొన్ని పత్రికా వార్తలను చూచేసరికి గతవారం పాశ్చాత్య దౌత్యవర్గాలలో కలవరం బయలుదేరింది. (శ్రీ కృష్ణమీనన్ ఇదివరలో రెండుసార్లు కాశ్మీర్ సమస్యపై మండలిలో వాదించి, పాశ్చాత్యరాజ్యాలు, వాటికి మిత్రదేశమైన పాకిస్తాన్ అనుసరిస్తున్న ధోరణి వ్యతిరేక పైఖరిని బయటపెట్టారు.)

పాకిస్తాన్, కమ్యూనిస్టు చైనాతో ప్రేమకలాపం సాగిస్తున్నా తాము ఆ దేశాన్ని సమర్థిస్తున్నందువల్ల, సోవియట్ యీవర్లు తాము మరీ ఇరుకువడి పోతామేమోనని పాశ్చాత్యజ్యాలవారు భయపడ్డారు.

భారతదేశంవారం వినిపించడానికి శ్రీ కృష్ణమీనన్ రావటమేకనుక జరిగితే పాశ్చాత్య రాజ్యాలు భద్రతామండలి సమావేశాన్ని వ్యతిరేకించవచ్చునని సమితిలోని కొందరు వ్యక్తులు చమత్కరించారు.

ఈలోగా పాశ్చాత్య దౌత్యవర్గాలవారు తమ మిత్రదేశమైన పాకిస్తాన్‌పై తమప్రభావం చూపేందుకు మరొక పారి ప్రయత్నిస్తున్నట్లుగా కనిపిస్తోంది.

తన వాదంలో తీవ్రతను తగ్గించవలసిందిగా భారత్‌కువచ్చేటటువంటి ఒత్తిడిని ఇటీవల పాకిస్తాన్ రాజధానిలోని భారత ప్రతినిధి కార్యాలయాన్ని మూయించివేస్తారు అందుకు ప్రతీకారంగా షిల్లాంగ్‌లోని పాకిస్తాన్ ప్రతినిధి కార్యాలయాన్ని మూసివేయ్యాలని భారత దేశానికి సలహాచెప్పడానికి వీలుకు బహుశా ఏర్పాట

విదేశాలలో రిపబ్లిక్ దినోత్సవ వేడుకలు

మాంచెస్టర్, జనవరి 26: స్వాతంత్ర్యానంతరం భారతదేశం సుస్థిరమైన, సుస్థిరమైన ప్రభుత్వాన్ని నెలకొల్పుకొనగలిగిందనీ, కొత్తగా ప్రాపించిన స్వాతంత్ర్యం తెచ్చుకుంటున్న దాన్నలకు భారత్ ఉదాహరణగా ఉన్నదనీ బ్రిటిష్ ప్రజలు ఉన్నారు అంటారు.

భారత రిపబ్లిక్ దినోత్సవ సందర్భంలో లంకాషైర్ భారత సమాఖ్య నిర్వహించి జరిపింది. ఆ సమయంలో అయన ప్రసంగించారు.

బెల్గ్రేడ్‌లో భారత రాష్ట్ర కార్యాలయ భవనంపర్యం వెడ్ శ్రీ ఓం ప్రకాశ్ ఎత్తి కాషాయరణ చేశారు. తర్వాత రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ రిపబ్లిక్ దినోత్సవ సందేశాన్ని చదివారు. పిల్లలకు మిఠాయిలు పంచిపెట్టారు. జనిటీలోనూ జరుపబడింది. త్రైనాడికి సంబంధించిన మూడు వార్తా చిత్రాలను ప్రదర్శించారు.

నిన్నరాత్రి భారతీయ విద్యార్థులు యుగోస్లావ్, ఎథేరీ విద్యార్థులకు విందు చేశారు. విషాద కాలక్షేపం కొనసాగింది.

రంగూనులో భారత రాయబారి నివాస గృహంలో రిపబ్లిక్ దినోత్సవం జరుపబడింది. అఖిల బర్మా భారతీయ సంఘాధ్యక్షుడు శ్రీ కుందీప్‌సింగ్ మాట్లాడారు. భారత వ్యవహార శ్రీ తాన్ సోవ్‌సాప్ రాష్ట్రపతి సందేశాన్ని చదివారు.

ఖాట్మాండులో భారత దౌత్య కార్యాలయం వద్ద రాయబారి శ్రీ హరీశ్వర్ దయాల్ పతాకావిష్కరణ కావించారు. డాక్టర్ రాధాకృష్ణన్ సందేశాన్ని చదివి వినిపించారు. తర్వాత సలుగురు దౌత్య కార్యాలయ ఉద్యోగులకు నగదు బహుమతులను ప్రదానం చేశారు.

శ్రీ దయాల్ జరిపిన విందుకు రాజకీయ, రాచకుటుంబం సభ్యులు, మంత్రులు అధికారులు, రాయబారులు హాజరైనారు.

కొంబోలో భారత హైకమిషనర్ శ్రీ ఐ. కె. కపూర్ నేటి సాయంత్రం విందు చేశారు. ఉదయం రిపబ్లిక్ దినోత్సవం జరుపబడింది.

కొంబోలోని అనేకవార్తా పత్రికలు ప్రత్యేక సంచికలను ప్రచురించాయి. కొన్ని భారతీపై సంపాదకీయాలను కూడా వ్రాశాయి.

సింహళ ప్రధాని శ్రీమతి సిరిమావో బండారు నాయకే భారత ప్రధానికి శుభాకాంక్షలు పంపారు.

రష్యాలో అనేకచోట్ల భారత రిపబ్లిక్ దినోత్సవం జరుపబడింది. 'మైత్రి సమావేశాల్లో' రష్యన్లు ఉభయదేశాల స్నేహ సంబంధాలను గూర్చి మాట్లాడారు.

మాస్కోలో వారంరోజులపాటు జరిగే 14 వేడ్కలు ఉత్సవాలను ప్రారంభించారు.

రష్యా కార్మికసంఘాల అఖిలసమాఖ్య కేంద్రసంఘం భారత్‌లోని కార్మిక సంఘాలకు శుభాకాంక్షలు తెలియజేసింది. 'టాస్' నేడు ప్రకటించింది.

మాస్కో వార్తాపత్రికలు భారత రిపబ్లిక్ దినోత్సవానికి సంబంధించి అనేక వ్యాసాలను ప్రకటించాయి.

ఢక్కాలో విందు రద్దు

ఢక్కాలోని భారత దౌత్యవర్గం అక్కడి ప్రస్తుత పరిస్థితిదృష్ట్యా రిపబ్లిక్ దినోత్సవ విందును రద్దుచేశారు.

భారత డిప్యూటీ హైకమిషనర్ కార్యాలయం సిబ్బంది కుటుంబంగా రిపబ్లిక్ దినోత్సవాన్ని జరుపుకున్నారు. రాష్ట్రపతి, ప్రధాని శ్రీ నెహ్రూ పంపిన సందేశాలు చదివి వినిపించబడ్డాయి.

చైనాతోసహాఅన్నిదేశాల నుంచి శుభాకాంక్షలు

న్యూఢిల్లీ, జనవరి 25: రిపబ్లిక్ దినోత్సవం జరుపుకుంటున్న సందర్భంలో అమెరికా అధ్యక్షుడు శ్రీ జాన్సన్, రష్యా అధ్యక్షుడు శ్రీ బ్రెజ్నెవ్, చైనా అధ్యక్షుడు శ్రీ లియూ షావో-చీ, పాక్ అధ్యక్షుడు శ్రీ అయూబ్‌ఖాన్ ప్రభృతులు రాష్ట్రపతి రాధాకృష్ణన్‌కు శుభాకాంక్షలను తెల్పుతూ సందేశాలు పంపారు.

శ్రీ లియూ షావో-చీ సందేశంలో యిలా ఉన్నది:-"చైనాప్రభుత్వం, ప్రజలతరఫున నా తరఫున నేను మీకు, భారతప్రజలకు రిపబ్లిక్ దినోత్సవ సందర్భంలో అభినందనలు తెల్పుతున్నాను. భారత రిపబ్లిక్ సౌభాగ్యాన్ని, భారతీయుల సంక్షేమాన్ని నేను కోరుకుంటున్నాను.

జెకోస్లావేకియా అధ్యక్షుడు, లావోస్ రాజు, కొరియా అధ్యక్షుడు, నేపాలియా అధ్యక్షుడు, నిరుల్వాం అధ్యక్షుని నుండికూడా శుభాకాంక్షలు వచ్చాయి.

శ్రీ లియూ షావో-చీ, శ్రీ చౌ-ఎన్-లై భారత్‌కు శుభాకాంక్షలు సందేశాలు పంపుతూ నవ-చైనా వార్తాసంస్థ ప్రకటించింది.

రష్యాప్రధాని శ్రీ నికితా క్రుశ్చేవ్ ప్రధాని శ్రీ నెహ్రూకు తంతినూ ఉభయ దేశాల స్నేహ, సహకార సంబంధాలు పెంపొందగలవనే విశ్వాసాన్ని ప్రకటించారు. శాంతియుత సహజీవనమాత్రాలు నిరయరంతం కొనసాగేటానికి ఉమ్మడి కృషి తోడ్పడుతుందని ఆయన తెల్పారు.

బర్మా అధ్యక్షుడు జనరల్ నెవిన్‌కూడా రాష్ట్రపతి రాధాకృష్ణన్‌కు రిపబ్లిక్ దినోత్సవ సందేశం పంపారు.

చండీఘడ్‌లో

చండీఘడ్: ఈ నగరం పంజాబ్ గవర్నర్ శ్రీ పద్మధామోదర్ 12 మంది పోలీసు అధికారులకు పతకాలు సమర్పించారు.

Printed and published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radhakrishna, at The Andhra Patrika Press, 6 & 7 Thambu Chetty Street, Madras-1. Acting Editor: P. Sri Ramulu. Phone Madras: 22244 & 21747; Hyderabad: 42703.

త్రివేంద్రంలో

త్రివేంద్రంలో పోలీసులు, హోంగార్డులు, బాలియ విద్యార్థి సైనికులు మార్చిఫాస్ట్ జరిపగా కేరళ గవర్నర్ శ్రీ వి. వి. గిరి వందనం స్వీకరించారు. అనంతరం శ్రీ గిరి ప్రసంగిస్తూ దేశరక్షణ లక్ష్యం పై సజీవమైన నేతలను పరిరక్షిస్తే, కార్మికులు, కర్షకులు, ప్రజలు తమ విధ్యుక్తధర్మాలను నిర్వర్తించి సైనికులకు అదనపు శక్తినివ్వాలని ఉద్బోధించారు.

పుదుచేరి, కర్నూల్, సిమ్లా, జబల్‌పూర్, రాంచీ, జయపూర్, కాశీ, రంగూన్, ఇథ్మాండు, నాసిక్ మొదలైనచోటలలో భారత రిపబ్లిక్ వార్షికోత్సవాలు జరిగినట్లు వార్తలు అందినవి.

ఢాకాలో భారత దౌత్య ప్రతినిధి విందు ఏర్పాటుచేసికూడా సరిగ్గా తిరస్కరించి దానిని రద్దుచేశారు. వాషింగ్టన్‌లో మాత్రం ఉత్సవ కార్యక్రమం కొద్దిసేపు జరిగింది.

పాట్నాలో

పాట్నాలో చలి మిక్కుటముగావున్నా గాంధీ మైదానంలో జరిగిన రిపబ్లిక్ వార్షికోత్సవానికి 50 వేల మందికిపైగా ప్రజలు హాజరైనారు. బీహార్ గవర్నర్ అనంతశయనం అయ్యంగార్ వందన స్వీకారం చేశారు.

భోపాల్‌లో

భోపాల్ ఉత్సవంలో మధ్యప్రదేశ్ గవర్నర్ శ్రీ పట్టాస్కర్ మాట్లాడుతూ దృఢతీర్మాన సంకల్పాలతో ప్రజలు పురోగమించవలసిన ఆవశ్యకతను, చిల్లర తగాదాలను విస్మరించవలసిన అగత్యాన్ని వివరించారు.

భారత్ హైకమీషనర్ డాక్టర్ జీవరాజ్ మెహతా గౌరవార్థం లండన్‌లో భారత, వాణిజ్యమండలివారు జనవరి 20 న విందు చేశారు. ఇంగ్లండు బ్యాంకు ప్రతినిధి శ్రీ ఇంచ్ కేడ్‌హడా ఈ విందులో పాల్గొని శ్రీ మెహతాతో చర్చలు జరిపారు.

జాతి విచక్షణ నిర్మూలన

లండన్, జనవరి 25: రాజకీయ ఖైదీలను విడుదల చేయడానికి దక్షిణాఫ్రికా ప్రభుత్వంపై అంతర్జాతీయపు ఒత్తిడి తీసుకొని రావలసిందని ప్రపంచ రాజ్యాలు చెందిన 130 మంది రాజకీయనేతలు, విప్లవులు, న్యాయమూర్తులు, విద్యావేత్తలు, శాస్త్రవేత్తలు నిన్న సమష్టిగా ఒక విజ్ఞప్తి చేశారు.

జంటనగరాలలో

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జనవరి 27: జంటనగరాలలోని అధికార, అనధికారసంస్థలు, రాజకీయపార్టీలు, ప్రజలు అమితోత్సాహంతో రిపబ్లిక్ దినోత్సవాన్ని జరుపుకున్నారు.

సికింద్రాబాదులో సైనికదళాలు, పోలీసులు అగ్నిమాపకదళం, ఎన్. సి. సి. విద్యార్థులు జరిపారు. ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి వందన స్వీకారం కావించారు.

జంటనగరాలలో పదుచోట్ల పతాకావిష్కరణ జరుపబడింది. విద్యాసంస్థలలో పతాకావిష్కరణానంతరం సమావేశాలు ఏర్పాటైనాయి. పిల్లలకు మిఠాయిలు పంచిపెట్టారు.

డివిజనల్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసులవద్ద విక్రాంతాబాదు సెంట్రల్ రైల్వే డివిజనల్ సూపరింటెండెంట్ శ్రీ ఎస్. వై. మనోహర్ పతాకాన్ని ఎగురవేశారు.

'వినోబా మైదాన్', బోగుల్‌కుంటలో శ్రీ రమేశ్‌కుమార్ జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు. హరిజన యువజనసంఘం, శ్రీ జనార్దన్ హరిజనమండలివారు ఏర్పాటుచేసిన ఉత్సవంలో శ్రీ రమేశ్ కుమార్, హరిజన యువజన సంఘాధ్యక్షుడు శ్రీ ఎం. నర్సింలు మాట్లాడారు. వినోబా సేవాసంఘం కార్యదర్శి శ్రీ తులసీదాసు వందన సమర్పణ కావించారు.

చిక్కడపల్లి చైతన్య ఆదర్శ కళాసమితి తమ ఆధ్వర్యంలో జరుపబడిన రిపబ్లిక్ దినోత్సవంలో శ్రీ వి. ఎస్. బాబు పతాకావిష్కరణ కావించాడు. శ్రీ నర్సింలు, శ్రీ డి. తులసీదాసు కూడా ఈ ఉత్సవానికి హాజరైనారు.

హిందీ ఆర్ట్స్ కళాశాలలో జరిగిన ఉత్సవానికి శ్రీ కొత్తూరు నీలయ్యగుప్త అధ్యక్షత వహించారు. హిందీ, మరాఠీ, తెలుగుభాషల్లో బృందగానం చేయబడింది. కళాశాల విద్యార్థి శ్రీ లక్ష్మీచంద్ కెనియా సేకరించిన అపురూపమైన తపాలాబిళ్లలను ప్రదర్శించారు. అమెరికా సమాచార శాఖవారిచ్చిన చలనచిత్రాన్ని ప్రదర్శించారు.

చంచలగూడ ప్రభుత్వ మాధ్యమిక పాఠశాలలో పతాకావిష్కరణ జరుపబడింది. ప్రధానోపాధ్యాయుడు శ్రీ ఎం. వెంకటస్వామి అధ్యక్షత వహించారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఉపాధ్యక్షుడు డాక్టర్ డి. ఎస్. రెడ్డి ఆర్ట్స్‌కాలేజీ భవనంపై జాతీయపతాకాన్ని ఎగురవేశారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు ప్రధాని శ్రీ నెహ్రూ సత్వరం కోలుకోవాలని ప్రార్థించారు.

నెల్లూరు

కలెక్టర్ శ్రీ ఎం. వి. రాజగోపాల్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. పోలీసు పరేడ్ మైదానంలో సాయుధ రిజర్వు పోలీసులు, జాతీయ విద్యార్థి సైనికులు, హోంగార్డులు విన్యాసపూర్వకంగా కవాతు చేస్తూ, పోలీస్ వాద్యబృందము జాతీయ గీతాన్ని బ్యాండులో ఆలాపిస్తూ గౌరవ వందనాన్ని కలెక్టర్ స్వీకరించారు.

కేంద్ర మాటీమంత్రి డా. బి. గోపాలరెడ్డి మాట్లాడుతూ, భారత రిపబ్లిక్‌గా అవతరించినప్పటినుండి దేశ ఆర్థిక, సాంఘికాభివృద్ధికి ప్రధాని నెహ్రూ నాయకత్వాన బృహత్తరమైన కృషి జరుగుచున్నదని చెబుతూ, దేశ స్వాతంత్ర్యాన్ని ప్రజలు సంరక్షించుకోవలసి వుంటుందన్నారు. సహకార నిర్మాణానికి మనకు దారిచూపేందుకు ప్రధాని నెహ్రూ అస్వస్థతనుండి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఇటీవల చైనా దుర్మార్గపు సందర్భంలో మాతృభూమిరక్షణలో అసువులు బాసిన వీరజవానులకు ఆయన జోహారు అర్పించారు. గ్రామీణాభివృద్ధిపట్ల శ్రద్ధ వహిస్తున్నందుకు కలెక్టరు శ్రీ రాజగోపాల్‌ను కూడా డా॥ గోపాలరెడ్డి ప్రశంసించారు. ఈ భారత నిర్మాణయజ్ఞములో పాల్గొనవలసిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ప్రముఖ రిపబ్లిక్ దినోత్సవ సందేశమిచ్చి సందర్భంగా డా॥ గోపాలరెడ్డి కలెక్టరు కృషిని వారి సందర్శనలు తెల్పారు. మధ్యాహ్నము తాలూకా ఆఫీసు ఆవరణలో సుమారు 1500 మంది పేదలకు అన్నదానము చేయడమైనది. సాయంత్రం కలెక్టరు గంగాళాలో సాంస్కృతిక ప్రదర్శనము నిర్వహించబడినది. శ్రీ లల్లూరు వెంకయ్య బృందమువారు నాదస్వరము వాయించారు. పురందరదాస్, త్యాగరాజ, క్షేత్రయ్య, దీక్షితార్ రచించిన కృతులను పాడారు. పాఠశాల బాలికలు భరతనాట్యము చేశారు.

స్థానిక పురపాలకసంఘం తదితరసంస్థలు కూడా రిపబ్లిక్‌దినోత్సవాలను జరుపుకొన్నవి. ప్రభుత్వ కార్యాలయాలన్నిటిపైనా ఆయా కార్యాలయాల అధికారులు జాతీయ పతాకాలను ఎగురవేశారు. (స్వ. వి.)

విశాఖపట్నం

(స్వకీయ విలేఖరి)

విశాఖపట్నం, జనవరి 27: భారత రిపబ్లిక్ 14 వ వార్షికోత్సవాలను నిన్న ఇక్కడ విద్యా సాంస్కృతిక, పారిశ్రామిక సంస్థలూ, రైల్వేకార్యాలయాలు ఘనంగా జరుపుకొన్నవి. కలెక్టరు శ్రీ కె. ఐ. విద్యాసాగర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, నౌకాదళం, ఎన్. సి. సి. లవారు, హోంగార్డులు సమిష్టిగా చేసిన సైనిక వందనాన్ని స్వీకరించారు. రిజర్వు పోలీసులు కవాతు విన్యాసాన్ని 10 వేల మంది ప్రజలు చూచారు.

కలెక్టరు తమ బంగళాలో సాయంత్రం పురప్రముఖులకు, పత్రికలవారికి విందుచేశారు. 200మందికి పైగా అతిథులు హాజరయ్యారు. అంతకుముందు కలెక్టరు అధ్యక్షతన జరిగిన బహిరంగసభలో జిల్లాపరిషత్ అధ్యక్షుడు శ్రీ రాజా పాగి సీతారామరాజు, ఉపాధ్యక్షుడు శ్రీ బాబూలాల్, శ్రీ కె. శ్రీ రామమూర్తి మరి ఉత్సవాలలో పాల్గొన్నారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు డాక్టర్ డి. ఎస్. రెడ్డి, రెడ్డి ముఖ్యమంత్రి స్వగ్రామంలో సందర్శనలో ప్రసంగిస్తూ రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలు ఘటనలో పాటలు జరుపుకున్నవి ఆంధ్రప్రదేశ్ మాత్రమే నన్నారు

కీలకపరిశ్రమల సత్వర అభివృద్ధి

ప్రణాళికామంత్రి భగత్ వివరణ

బొంబాయి, జన 24: లక్ష్యిక వ్యవస్థలోని కొన్ని కీలకమైన రంగాలు సత్వర అభివృద్ధి సాధించేందుకు ప్రణాళికలోని ముఖ్యమైన పథకాలను మరికొంత అభివృద్ధి పరచే ఒక సమగ్ర ప్రణాళిక సంఘము, కేంద్రప్రభుత్వము అనుసరించిందని కేంద్ర ప్రణాళికాశాఖమంత్రి శ్రీ బి. ఆర్. భగత్ తెలియజేశారు.

లోగడ అన్నివిధాలను ఏకాలంలో అమలు జరుపటానికి ప్రయత్నం జరిగిందనీ దీని మూలంగా ముఖ్యమైన లక్ష్యాలు నెరవేర పోయాయనీ, భారత వ్యాపారపరిశ్రమల మండలి ఇండియన్ మర్చంట్స్ చేంబర్‌లో ప్రసంగిస్తూ శ్రీ భగత్ పేర్కొనగలిగారు.

ఇప్పటి కొత్త విధానం కింద కొన్ని కీలకమైన రంగాల్లో మరింత శ్రద్ధగా పని చేయటం జరుగుతుందనీ, వాటి అభివృద్ధి మార్గంలో గల అడ్డంకులు గమనించి శీఘ్రంగా తొలగించటానికి చర్యలు తీసుకుంటున్నామనీ ఆయన చెప్పారు.

ఇటీవల జరుపబడిన ప్రణాళికాసంఘ సమావేశంలో 26 కీలక పరిశ్రమల జాబితాను తయారుచేసిన విషయాన్ని ఆయన గుర్తుకు తెచ్చారు.

ఉస్మానియాకు ఎక్కువ బహుమతులు

యువజనోత్సవాలు: సంజీవరెడ్డి ప్రశంస

హైదరాబాద్, జనవరి 27: ఆంధ్రప్రదేశ్ అంతర్విశ్వవిద్యాలయ యువజనోత్సవాలు గత రాత్రి యిక్కడ సమాప్తమైనవి. మూడురోజులపాటు సంగీతవాద్య పోటీలు, సాంస్కృతిక ప్రదర్శనలు జరిగినవి. ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి బహుమతులు బహుమతులు అందజేశారు.

ఉస్మానియాకు ఎక్కువ బహుమతులు లభించినవి. ఆంధ్రకు ద్వితీయస్థానం, శ్రీ వేంకటేశ్వరకు తృతీయస్థానం లభించినవి.

ముఖ్యమంత్రి, విద్యార్థుల కళానైపుణ్యాన్ని కీర్తించారు.

దాదాపు 12వేల మంది యువజనులు పాల్గొన్నారు.

(ఎం. ఎస్. వి) గత్రు మాట్లాడుతూ, భారత రిపబ్లిక్ రాజ్యాంగం ఆదర్శ సిద్ధాంతాలకు పునః అంకితభావం చేయాలని ప్రజలను ఉద్బోధించారు.

గ్రామోద్యోగులసమస్యపై రెవిన్యూమంత్రితో చర్చలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జనవరి 27: గ్రామోద్యోగం సాధక బాధకాలను గురించి ఆ సంఘాధ్యక్షులు శ్రీ కోరిమిల్లి వీరభద్రరావు ప్రభృతులు నిన్న, ఇవ్వాళ రెవిన్యూ మంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డిగారితో చర్చించారు. రెవిన్యూబోర్డు సభ్యుడు శ్రీ కె. ఎస్. అనంత రామకూడా ఈ చర్చలకు హాజరైనారు.

రెవిన్యూ మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి ఆంధ్రపత్రిక ప్రతినిధితో మాట్లాడుతూ సమస్యలకు సమస్యలు కొన్నింటిని పరిష్కరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదనీ, సత్వరమే ఇవి నిర్ణయించి చేసుకొనవచ్చునని అన్నారు. వివరాలు బోర్డు సభ్యుడు శ్రీ అనంతరామ్ సంఘ ప్రతినిధులతో సంప్రదిస్తారని మంత్రి అన్నారు.

యువజనోత్సవాలు: సంజీవరెడ్డి ప్రశంస

హైదరాబాద్, జనవరి 27: ఆంధ్రప్రదేశ్ అంతర్విశ్వవిద్యాలయ యువజనోత్సవాలు గత రాత్రి యిక్కడ సమాప్తమైనవి. మూడురోజులపాటు సంగీతవాద్య పోటీలు, సాంస్కృతిక ప్రదర్శనలు జరిగినవి. ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి బహుమతులు బహుమతులు అందజేశారు.

ఉస్మానియాకు ఎక్కువ బహుమతులు లభించినవి. ఆంధ్రకు ద్వితీయస్థానం, శ్రీ వేంకటేశ్వరకు తృతీయస్థానం లభించినవి.

ముఖ్యమంత్రి, విద్యార్థుల కళానైపుణ్యాన్ని కీర్తించారు.

దాదాపు 12వేల మంది యువజనులు పాల్గొన్నారు.

కేంద్ర, రాష్ట్రప్రభుత్వాల మధ్య ఇతోధిక సహకారం

లాల్‌బహదూర్ శాస్త్రి విజ్ఞప్తి: భారత్ లక్ష్యంపై వివరణ

న్యూఢిల్లీ, జనవరి 27: వివిధ సమస్యల పరిష్కారానికీ, కర్తవ్యనిర్వహణకూ కేంద్ర, రాష్ట్రప్రభుత్వాల మధ్య మరింత సహకారం అవసరమైనదని కేంద్ర ప్రభుత్వంలో హోర్జుఫోలియో లేని మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి గత రాత్రి యిక్కడి పేర్కొన్నారు.

రిపబ్లిక్ వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం రాత్రి రేడియోలో శ్రీ శాస్త్రి ప్రసంగిస్తూ అనేక మతాలు, భాషలు నున్నప్పటికీ ప్రతి రాష్ట్రమూ తనకు సమస్యల సమస్యలు లేకుండా ఎదుర్కొంటున్నదనీ, కాగా ఒక రాష్ట్రం, మరొకరాష్ట్రంలో సహకరిస్తున్నదనీ, ముందుముందు ఈ సహకారం ఇంకా వృద్ధి చెందాలనీ అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మరింత సమన్వయం కావడానికి ఒక్కటే మార్గమన్నారు.

సమస్యలు ప్రజాస్వామిక రిపబ్లిక్ స్థాపనే తమ లక్ష్యమనుకుంటూ అట్టి వ్యవస్థలో ప్రజాసామాన్యానికి, కర్షకులకు, కార్మికులకు, మధ్యతరగతివారికి మరింత ప్రయోజనం వుండగలదన్నారు.

సైనికులకు అదనపు జీతమనే భావం పటాపంచలై ప్రవర్తనలో సదర్థకార్థం వర్ధిల్లుతున్నదంటే దీనికి జనకులు గాంధీ మహాత్ముడే నన్నారు.

సహకార సంఘాలు

మైసూరు ప్రభుత్వ నిర్ణయం

బెంగుళూరు, జనవరి 24: పెద్దఎత్తున పరిధాన్యం కొనుగోలు చేసేందుకు రాష్ట్రంలోని సహకార సంఘాలను ప్రోత్సహించేందుకు మైసూరు ప్రభుత్వము నిర్ణయించుకున్నది. సహకార సంఘాలలోని తమ వాటా ధనాన్ని రు 5 లక్షలు పెంచదలచింది.

పల్లధరలపెచ్చే హెచ్చుతగ్గులవల్ల సహకార సంఘాలకు కలిగే నష్టాలను తీర్చడానికి గాను ఒక నిధిని ఏర్పాటు చేసేందుకుకూడా మైసూరు ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నిధికి రు 5 లక్షలు ప్రభుత్వము పెడుతుంది. పరిధాన్యం క్రయానికి ప్రభుత్వము అనుమతి యిచ్చిన సహకారసంఘాలు 'నల్గా' ఒకటికి 20 రూపాయల చొప్పున నిధికి యివ్వవలసి వుంటుంది.

ముచ్చటైన 3 వ అఖరువారము
సెలెక్ట్ - (మద్రాసు)
ఎ. నాగేశ్వరరావు, సావిత్రి, జానకి, గుమ్మడి, వాసంతి, ఎస్. వి. రంగారావుగారలు నటించిన
బాబూ మూవీస్ వారి
"మంచిమనసులు"
డైరెక్షన్: ఆదుర్తి సుబ్బారావు

కుటుంబమంతా, సౌఖ్యమునకు, అందమునకు బట్టలను ధరించుటకు...
వాళ్ళు కొనుక్కొనేవి...
రోహిత్
షర్టింగులు
సాదా లేక గీతలవి
*సానిటైజ్డ్
రోహిత్
చీరలు...
రవిక, ఫ్రాక్, ఇత్యాది బట్టలు
చక్కగా నేయబడినవి
అద్భుతముగా
తయారైనవి
రోహిత్
మిల్స్
లిమిటెడ్
లోఫ్రా మెహమెదాబాద్,
అహమ్మదాబాద్ - 8.
RPY-5
రోహిత్ గ్రూప్ ఎంటర్‌ప్రైజ్

నేను అదృష్టవంతుడను

గోపాల్ నా ప్రాణమిత్రుడు. అన్ని కార్యాలు మేము కలిసి చేసే వాళ్ళము. ఇప్పుడు వాడు వెళ్ళిపోయాడు, తిరిగి రాడు. నేను అదృష్టవంతుడను; కొద్దిగాయముతో బ్రతికాను.

ఇంతకూ, మనం రోడ్డు ప్రమాదాలను తప్పించవచ్చు. అయితే, తప్పించం. అదే అసలు విషాదకరమైన విశేషం. ఈ ప్రమాదాలు పాటింతటవి జరగవు. వాటికి కారణం వేరే వుంటుంది. ఏదో పొరపాటునో, అజాగ్రతవల్లనో, స్వార్థం మూలంగానో అవి జరుగుతాయి. వాటిని సాధ్యమైనంతవరకు తగ్గించ దానికి మనం ఎంత స్వల్ప ప్రయత్నం చేసినా చాలు. ఖచ్చితంగా ఆ పని చేయవచ్చు. చాలా ప్రాణాలను కాపాడవచ్చు. బహుశా అది మీ ప్రాణం కూడా కావచ్చునేమో!

రోడ్డు భద్రత...
జీవన్మరణ సమస్య

రోడ్డు ప్రమాదాల నివారణ దృష్ట్యా
బర్మా షెల్
వారివే ఆటో చేయబడినది.